


ఇజ్రాయెల్ తో ఉద్రిక్తతలు.. గగనతలం మూసివేతను పొడిగించిన ఇరాన్

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




అమెరికా ప్రభుత్వానికి బిల్ గేట్స్ హెచ్చరిక!

సంపుటి : 03 సంచిక : 138 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 28-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం మినీ ఇండియా



- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం మినీ ఇండియా గా పేరు గాంచిందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు
- కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్?బోయిన్పల్లి డివిజన్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
- కాలనీలో రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఈటల రాజేందర్ దృష్టికి తీసుకు వచ్చారు.

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం మినీ ఇండియా గా పేరు గాంచిందని ఎంపీ మిగతా 2లో

## సంబంధం లేకుండానే
# కలిసి మెలిసి తిరిగారా?
### ఆ అరెస్టులు ఎందుకు చూపడం లేదు?

బ్యాంక్ రుణాల కోసం ఈ-స్టాంప్ డ్యూటీ చెల్లింపుల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఎ.సురేంద్రబాబు భారీ స్కామ్ చేశారని, దీనిపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేసేలా సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయాలని అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు.

తన అనుచరుడిని దళారిగా చేసి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించిన ఎమ్మెల్యే, ఫోర్జరీతో వందల కోట్ల బ్యాంక్ రుణాలు కాజేశారని ఆయన ఆరోపించారు.



తాడేపల్లి: బ్యాంక్ రుణాల కోసం ఈ-స్టాంప్ డ్యూటీ చెల్లింపుల్లో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే

## భోగాపురం విమానాశ్రయం పనులు
# 78శాతం పూర్తయ్యాయి
### ఏపీలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు.



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు.


## దమ్ముంటే ఎన్నికలకు సిద్ధం కావాలి




- రేవంత్‌కు దమ్ముంటే కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని.. ఆయా స్థానాల్లో వెంటనే ఎన్నికలకు సిద్ధం కావాలని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి డిమాండ్ చేశారు
- సీఎం రేవంత్‌రెడ్డి శిగమూగుతూ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

## కలెక్టర్లు వారంలో రెండు
# స్కూళ్లు సందర్శించాలి
### విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి
### అంతా మీ ఇష్టమేనా..?: సీఎం రేవంత్
### రోడ్లపై నీరు నిలిచే చోట ముందస్తు చర్యలు చేపట్టండి
### రాష్ట్రం దివాలా తీస్తే.. ఆ ముగ్గురూ సంపన్నులెలా అయ్యారు

- ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఎందుకు ఆపుతున్నారు.. పాత ఫీజులతో ఇవ్వాలన్నా.. లెక్క చేయరెందుకు?
- ఉన్నత విద్యామండలితో పంచాయితీ ఏంటి
- వాళ్లూ.. మీరూ కూర్చొని మాట్లాడుకోండి
- విద్యాశాఖ, సాంకేతిక విద్య అధికారులపై సీఎం మండిపాటు
- వ్యక్తిగత ప్రతిష్ట మానుకొని కలిసి పనిచేయాలని సూచన
- విద్యాశాఖ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష
- సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
- విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు.
- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు.
- పాఠశాలల్లో అవసరమైన మేర గదులను నిర్మించాలని సూచించారు.
- అంతే కాకుండా స్కూళ్లలో సోలార్ కిచెన్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.
- పదోతరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.



తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. పాఠశాలల్లో అవసరమైన మేర గదులను నిర్మించాలని సూచించారు. అంతే కాకుండా స్కూళ్లలో సోలార్ కిచెన్లను మిగతా 2లో

## రేవంత్.. ఆ డబ్బంతా
# ఎక్కడికి పోతోంది?

**రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి బిరుదు ఇవ్వాలి**

**18 నెలల కాంగ్రెస్ పాలనలో రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన కానీ.. పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేక పోతున్నారంటూ ఆమె నిలదీశారు.**



18 నెలల కాంగ్రెస్ పాలనలో రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రెండు మిగతా 2లో

# ఇరాన్ అణుశక్తికి చెక్ పెట్టాం

ఇరాన్ అణుకేంద్రాలపై చేసిన దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్ అణుకేంద్రాలపై చేసిన దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఇటీవల ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు చేసి వాటిని నాశనం చేసిందని అని ఆయన అన్నారు.ట్రూత్ సోషల్ లో చేసిన పోస్ట్ లో మిగతా 2లో




# ముగ్గురు ఇజ్రాయెల్ గూఢచారులను ఉరితీసిన ఇరాన్

700 మంది అనుమానితుల అరెస్టు

అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ కుదిరిన మరుసటి రోజే ఇరాన్.. ముగ్గురు ఇజ్రాయెల్ గూఢచారులను ఉరితీసింది.

టెహ్రాన్: అమెరికా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ కుదిరిన మరుసటి రోజే ఇరాన్.. ముగ్గురు ఇజ్రాయెల్ గూఢచారులను ఉరితీసింది. గూఢచర్యం అనుమానం, గూఢచారులకు ఆవాసం కల్పిస్తున్న ఆరోపణలతో 700 మందిని అరెస్టు చేసింది. మిగతా 2లో



## సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం



- 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు.
- కలెక్టర్ కంటే ఎమ్మెల్యే ప్రొటోకాల్ పెద్దదని చెప్పారు.

## లేపాక్షి, తిరుపతిలో
# స్పేస్ సిటీల ఏర్పాటు
### తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీలు
### స్పేస్ పాలసీ 4.0పై సీఎం చంద్రబాబు సమీక్ష

- రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఏపీ స్పేస్ పాలసీ
- 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాల నిర్దేశం

స్పేస్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొత్తం రూ.25వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని ఆకర్షణీయంగా రూపొందించినట్టు సీఎం తెలిపారు.

ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా 5వేలు, పరోక్షంగా 30వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. స్పేస్ పరిశ్రమలకు 25 నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీలు కల్పిస్తున్నామని వెల్లడించారు.

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

అమరావతి: స్పేస్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొత్తం రూ.25వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని ఆకర్షణీయంగా రూపొందించినట్టు సీఎం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా 5వేలు, పరోక్షంగా 30వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు.




## జగన్ ఎమ్మెల్యే కాదు మాజీ సీఎం




- జగన్ ఎమ్మెల్యే కాదని మాజీ ముఖ్యమంత్రి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు.
- జగన్ ఎమ్మెల్యే అని ఆయనకు ఇవ్వాల్సిన భద్రత ఇస్తున్నామని హోం మంత్రి అనిత చేసిన వ్యాఖ్యలపై బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు

అఖండ భూమి

శనివారం 28-06-2025

# ఇరాన్ అణుశక్తికి చెక్ పెట్టాం

ఇరాన్ లోని ఫోర్డ్ ఎన్‌రిచ్‌మెంట్ సైట్ పై ఇరాక్ చేసిన అంచనాను ట్రంప్ ప్రస్తావించారు. ఇజ్రాయెల్ అణు సంస్థ ప్రకారం.. ఇరాన్‌లోని ప్రముఖ అణు సదుపాయమైన "ఫోర్డ్ ఎన్‌రిచ్‌మెంట్ సైట్" పూర్తిగా పనికిరాని స్థితిలోకి వెళ్లిందని పేర్కొన్నారు. దీని వల్ల ఇరాన్ అణు ఆయుధాల అభివృద్ధి అన్ని సంవత్సరాల పాటు వాయిదా పడింది అని ట్రంప్ తెలిపారు.అయితే అమెరికా రక్షణ గోప్య విభాగమైన డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ లీక్ చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం.. ఈ దాడుల వల్ల పరిమితమైన నష్టం మాత్రమే సంభవించిందని, కేవలం నెలల పాటు మాత్రమే ఇరాన్ అణు ప్రాజెక్టులు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. ఫోర్డ్ వంటి భూగర్భ కేంద్రాలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఇప్పటిదాకా నిర్ధారణ కాలేదని పేర్కొన్నారు.ఈ నివేదికలను ట్రంప్ ఖండించారు. %ణ×ూ% నివేదికను ఆయన తప్పుడు అంచనాగా అభివర్ణించారు. పైలట్లు, ముఖ్యంగా %దీ%-2 బాంబర్లను నడిపిన సిబ్బంది చక్కగా పని చేశారని చెప్పారు. "మీడియా వీరిని అపహాస్యం చేస్తోంది. ఇది జాగ్రత్తగా చూస్తే అప్రాథమికమైన చర్య" అంటూ విమర్శలు చేశారు.వైట్ హౌస్ అధికార ప్రతినిధులు కూడా ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతుగా స్పందించారు. ఇజ్రాయెల్ నివేదికను ఆధారంగా చూపిస్తూ అమెరికా ఇంటెలిజెన్స్ సమాచారం తప్పు అని పేర్కొన్నారు. ట్రంప్ వద్ద ఇంకా బయటపెట్టని ఆధారాలున్నాయని కూడా వెల్లడించారు.ఇరాన్ అధికారులు తమ సదుపాయాలు గణనీయంగా దెబ్బతిన్నాయని అంగీకరించినప్పటికీ పూర్తి స్థాయిలో వివరాలు వెల్లడించలేదు. ఇంటెలిజెన్స్ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇరాన్ అణుకేంద్రాల్లోని సెంట్రిఫ్యూజులు చాలా వరకూ పనిచేస్తున్నాయి. ఉపగ్రహ చిత్రాలు ఫోర్డ్ ప్రాంతంలో భారీ పేలుళ్లలు చూపుతున్నప్పటికీ భూగర్భ సదుపాయాల పూర్తి ధ్వంసంపై స్పష్టత లేదు. ప్రస్తుతానికి ఈ దాడుల వల్ల ఎటువంటి స్థాయిలో ఇరాన్ అణు ప్రోగ్రామ్ దెబ్బతిన్నదనే విషయంలో స్పష్టత రాలేదు.ట్రంప్.. ఇజ్రాయెల్ నివేదికల ఆధారంగా ఇరాన్ అణు శక్తికి చెక్ పెట్టాం అని చెబుతుండగా.. అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థలు మాత్రం జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నాయి.

# ముగ్గురు ఇజ్రాయెల్ గూఢచారులను ఉరితీసిన ఇరాన్

12 రోజుల పాటు కొనసాగిన తీవ్ర ఘర్షణ, అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే. ఒక రోజు తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముగ్గురు వ్యక్తులు ఇజ్రాయెల్ గూఢచార వ్యవస్థ మొస్సాద్‌కు సహకరించారని, ఒక వ్యక్తి హత్యకు ఉపయోగించిన పరికరాలను రవాణా చేశారని, సున్నితమైన సమాచారాన్ని మొసాద్‌కు అందించారని ఇరాన్ ఆరోపించింది. 'హత్యలు చేయడానికి దేశంలోకి పరికరాలను దిగుమతి చేయడానికి ప్రయత్నించిన ఇద్రిస్ అలీ, ఆజాద్ షోజై, రసూల్ అహ్మద్ రసూల్‌లను అరెస్టు చేసి... ఇజ్రాయెల్‌కు సహకరించినందుకు ఈ ఉదయం శిక్ష అమలు చేశారు. వారిని ఉరితీశారు'అని న్యాయవ్యవస్థకు చెందిన మిజాన్ వెబ్‌సైట్ పేర్కొంది. తుర్కియే సరిహద్దుకు సమీపంలో ఉన్న వాయవ్య నగరమైన ఉర్మియాలో ఈ ఉరిశిక్షలు అమలు జరిగాయి. నీలిరంగు జైలు యూనిఫాంలో ఉన్న ముగ్గురు వ్యక్తుల ఫోటోను కూడా కోర్టు పంచుకుంది. ఇరాన్, ఇజ్రాయెల్ వివాదం దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇరాన్‌లో ప్రధాన ప్రత్యర్థి ఇజ్రాయెల్‌తో సహా విదేశీ నిఘా సేవలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న ఏజెంట్లను అరెస్టు చేయడం, ఉరితీయడం తరచుగా జరుగుతుంది. జూన్ 13న ఇజ్రాయెల్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత, ఆ దేశంతో సంబంధాలున్న వ్యక్తులపై త్వరిత చర్యలు తీసుకుంటామని టెహ్రాన్ ప్రతిజ్ఞ చేసింది. ఈ నేపథ్యంలోనే దోషులుగా తేలిన అనేక మంది వ్యక్తులను ఇరాన్ ఉరితీసింది.

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం మినీ ఇండియా

ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్?బోయిన్పల్లి డివిజన్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాలనీలో రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఈటల రాజేందర్? దృష్టికి తీసుకు వచ్చారు. అదే విధంగా కాలనీలో ఆకతాయిల సంచారం ఎక్కువగా ఉండటంతో కాలనీ వాసులు తరచు సమస్యలు ఎదురుకుంటున్నామని అన్నారు. కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఈటల రాజేందర్? హామి ఇచ్చారు.అదే విధంగా మల్కాజిగిరి పార్లమెంట్? నియోజకవర్గ ప్రజలను తనను ఎంతగానో ఆదరించి అక్కున చేర్చుకున్నారని, నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన వారు నివాసం ఉంటుండడంతో మినీ ఇండియా గా పేరు గాంచిందని అన్నారు. ఇక్కడ ఉద్యోగం కోసం వచ్చే వారు, పొట్ట చేత పట్టుకుని ఉపాధి కోసం వచ్చేవారు, కూలి పనికి వచ్చే వారు అన్ని రకాలు ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారని అన్నారు. నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనుల కోసం తాను ప్రజల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలను సైతం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. అనారోగ్యం పాలైతే రాత్రి పూట మెడిసిన్? దొరకడం లేదు కానీ ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు మద్యం మాత్రం అందుబాటులో ఉంటుందని అన్నారు.చిన్న పిల్లలు సైతం మద్యానికి అలవాటు పడుతు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పిల్లలపై పెద్దలు నిరంతరం నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కాలనీ వాసులు కమ్యూనిటి హాల్? కోసం అడిగారని, స్థలం ఉంటే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్? రావు, నియోజకవర్గం ఇన్?చార్జి మాధవరం కాంతారవు, శ్రీకర రావు, డివిజన్? అధ్యక్షుడు సంతోష్? గౌడ్, అమర్? సింగ్? రాథోడ్?, రాజుగౌడ్?, లక్ష్మీయాదవ్?, సమతా నగర్ అధ్యక్షుడు రామచంద్ర రావు, మధుసుధన్ రెడ్డి, జెవిఆర్ ఎంక్లేవ్ వెంకటేశ్వర రావు, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే ఎన్నికలకు సిద్ధం కావాలి

రేవంత్‌కు దమ్ముంటే కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని.. ఆయా స్థానాల్లో వెంటనే ఎన్నికలకు సిద్ధం కావాలని శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి డిమాండ్ చేశారు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి శిగమూగుతూ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ చచ్చిన పాము అని రేవంత్ అంటున్నారని.. చచ్చిన పామో, చంపే పామో కాలమే నిర్ణయిస్తుందని అన్నారు. కాంగ్రెస్ తెలంగాణను ఆంధ్రాతో కలిపి ద్రోహం చేసిందని.. నీళ్ల విషయంలోనూ అదే ద్రోహం చేసిందని అన్నారు. తెలంగాణకు ద్రోహం చేసిన వారిని.. ఉద్యమంలో తెలంగాణ యువతను చంపిన కాంగ్రెస్ పార్టీని ఉరి తీయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలులో నిర్లక్ష్యం చేస్తున్నదని.. హామీలు అడిగితే నిర్బంధం కొనసాగిస్తున్నారని ఆరోపించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం

అమరావతి: 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యేలకు అవమానం జరిగిందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. కలెక్టర్ కంటే ఎమ్మెల్యే ప్రొటోకాల్ పెద్దదని చెప్పారు."కలెక్టర్, ఎస్పీ, ఎంపీని ఒక టేబుల్ వద్ద కూర్చోబెట్టారు. మరో టేబుల్ వద్ద కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిపి ఎమ్మెల్యేలను కూర్చోబెట్టారు. ప్రభుత్వం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ నిబంధనలు పాటించలేదు. ప్రభుత్వ కార్యక్రమానికి స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను కూడా ఆహ్వానించాలి.ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి లేఖ రాస్తా. ఇది మొదటి తప్పుగా భావిస్తున్నా. కార్యక్రమానికి వెళ్లి ఉంటే సీటింగ్ విధానం చూసి బయటకు వచ్చేసేవాడిని. అవమానం జరిగిందని చాలా మంది ఎమ్మెల్యేలు నాతో చెప్పినందునే మాట్లాడుతున్నా. ప్రొటోకాల్ ఉల్లంఘన ప్రభుత్వ పెద్దలకు తెలిసే జరిగిందో.. లేదో నాకు తెలియదు" అని రఘురామ వ్యాఖ్యానించారు.

# జగన్ ఎమ్మెల్యే కాదు మాజీ సీఎం

జగన్ ఎమ్మెల్యే కాదని మాజీ ముఖ్యమంత్రి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. జగన్ ఎమ్మెల్యే అని ఆయనకు ఇవ్వాల్సిన భద్రత ఇస్తున్నామని హోం మంత్రి అనిత చేసిన వ్యాఖ్యలపై బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు.పనిమాలిన మాటలు మానుకోవాలని హితవుపలికారు.బాధ్యత లేని మాటలు, బాధ్యతా రాహిత్యమైన మాటలు అని మండిపడ్డారు. టీడీపీ నాయకులు ఎంత బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రభుత్వానికి కొన్ని నిబంధనలు ఉంటాయని ఎవరైనా చట్ట ప్రకారం నడవాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా తమ బాధ్యతను నిర్వహిస్తామని, అధికార పార్టీని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తామన్నారు. జగన్ పై టీడీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని అన్నారు. భద్రత కల్పించకపోగా తిరిగి తమ నాయకుడిపై కేసులు పెడుతోందని మండిపడ్డారు. జగన్ ప్రజాధరణ ఉన్న నాయకుడు అని ఆయనకు సెక్యురిటీ కల్పించాలని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ సెక్యూరిటీ వైఫల్యంపై వైసీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, పోలీసులు ఆయనకు సరైన భద్రత కల్పించడం లేదని ఆరోపిస్తున్నారు.పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో చోటు చేసుకున్న పరిణామాలపైనా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాజ్ భవన్‌కు వెళ్లి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిశారు. సింగయ్య మృతికి సంబంధించిన కేసుపైనా బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి సహా తదితర వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై మండిపడ్డారు. తమ నాయకుడిపై అక్రమంగా కేసు పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తున్నందునే తమ నేతలపై కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. సింగయ్య మృతి వ్యవహారంలో ప్రభుత్వం ఒత్తిడితోనే జగన్‌పై కేసు నమోదు చేశారని, వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# కలెక్టర్లు వారంలో రెండు స్కూళ్లు సందర్శించాలి

ఏర్పాటు చేయాలని చెప్పారు. పదోతరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవి సెలవుల తరవాత ఇటీవలే రాష్ట్రంలో పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తామని అనేకసార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దిశగానే ఇప్పుడు ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది.తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు.ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని%ఓ% సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు.పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.పట్టణాల్లో, నగరాల్లో అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పురపాలకశాఖపై సమీక్ష నిర్వహించారు.మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి పనుల గురించి సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో శానిటేషన్, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థపై శ్రద్ధ వహించాలన్నారు. రోడ్లపై నీరు నిలిచే చోట ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓఆర్ఆర్ వరకు కోర్ అర్బన్ రీజియన్‌లో భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు చేయాలన్నారు. తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు, మెట్రో కనెక్టివిటీ, ఎలివేటెడ్ కారిడార్లపై పూర్తి ప్రణాళికతో రావాలని చెప్పారు. రాబోయే 25 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారురైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం ఇవాళ్టితో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేల కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు."మా ప్రజాప్రభుత్వంలో మా మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చాం.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం.

# లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటు

లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. స్పేస్ పరిశ్రమలకు 25 నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీలు కల్పిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులను భాగస్వాములు చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. తుది పాలసీ రూపకల్పనపై సీఎం సమీక్ష చేశారు.స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి... 2025-35 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. నాడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు

స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

లేపాక్షిలో టెక్నాలజీ స్పేస్ సిటీ

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి."తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి - శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్-2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్ట్స్ జెనరేషన్ లాంచ్ వెహికల్ , శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు.

# రేవంత్.. ఆ డబ్బంతా ఎక్కడికి పోతోంది?

లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన కానీ.. పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేక పోతున్నారంటూ ఆమె నిలదీశారు."అప్పు కావాలని ఆర్ఏసీ సంస్థకు రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఆ లేఖలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చాలా గొప్పగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేకపోతున్నాడు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించాడు. రాష్ట్ర ఆదాయం ఎక్కడకి పోతుందో ప్రజలకు రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి" అంటూ కవిత డిమాండ్ చేశారు."అవినీతి చక్రవర్తి బిరుదు రేవంత్ రెడ్డికి ఇవ్వాలి. వాస్తవాలు లేకుండా నేను ఏది మాట్లాడను. రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు దేనికి ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి. భద్రాచలంలో రాముడు మునిగిపోతుంటే తెలంగాణలో ఉన్న బీజేపీ ఎంపీలకు చీమ కుట్టినట్లు లేదు. ప్రజా భవన్‌లో చంద్రబాబుకు హైదరాబాద్ బిర్యాని తినిపించి బనకచర్ల ప్రాజెక్ట్ కట్టుకోండి అని రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. కలలో కూడ తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేయరు. రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఇద్దరు ప్రజా భవన్‌లో కలిసినప్పుడే గోదావరి జలాలను ఏపీకి రేవంత్ రెడ్డి కట్టబెట్టిండు" అంటూ కవిత చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి బిరుదు ఇవ్వాలి: ఎమ్మెల్సీ కవిత 18 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో రూ.2 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. అయినా పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేక పోతున్నారని మండిపడ్డారు. 18 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో రూ.2 లక్షల కోట్లు అప్పు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. అయినా పెన్షన్లు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వలేక పోతున్నారని మండిపడ్డారు. అప్పు కావాలని ఆర్ఏసీ సంస్థకు రేవంత్ రెడ్డి లేఖ రాశారని చెప్పారు. ఆ లేఖలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చాలా గొప్పగా పేర్కొన్నారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక పోతున్నాడని విమర్శించారు.కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించారని చెప్పారు. రాష్ట్ర ఆదాయం ఎక్కడకి పోతుందో ప్రజలకు ముఖ్యమంత్రి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి అవినీతి చక్రవర్తి బిరుదు ఇవ్వాలన్నారు. వాస్తవాలు లేకుండా తాను ఏది మాట్లాడనని చెప్పారు. రూ.2 లక్షల కోట్ల అప్పు దేనికి ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చెయ్యాలన్నారు. భద్రాచలంలో రాముడు మునిగిపోతుంటే తెలంగాణలో ఉన్న బీజేపీ ఎంపీలకు చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ప్రజా భవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబుకు హైదరాబాద్ బిర్యానీ తినిపించి బనకచర్ల ప్రాజెక్ట్ కట్టుకోండి అని రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్నారు. కలలో కూడ తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేయరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఇద్దరు ప్రజా భవన్‌లో కలిసినప్పుడే గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు రేవంత్ రెడ్డి కట్టబెట్టాడని ఆరోపించారు.

# సంబంధం లేకుండానే కలిసి మెలిసి తిరిగారా?

ఎ.సురేంద్రబాబు భారీ స్కామ్ చేశారని, దీనిపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేసేలా సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయాలని అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు.తన అనుచరుడిని దళారిగా చేసి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించిన ఎమ్మెల్యే, ఫోర్జరీతో వందల కోట్ల బ్యాంక్ రుణాలు కాజేశారని ఆయన ఆరోపించారు. దాన్నుంచి తప్పించుకునేందుకు ఎమ్మెల్యే, తన దళారి 'మీ-సేవ' నిర్వాహకుడైన బాబుపై మొత్తం నింద వేశారని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ తలారి రంగయ్య తెలిపారు. ప్రెస్‌మీట్‌లో మాజీ ఎంపీ ఇంకా ఏం మాట్లాడారంటే..:

'మీసేవ' నిర్వాహకుడికి అది సాధ్యమా?:

కళ్యాణదుర్గం కేంద్రంగా నకిలీ ఈ%-%స్టాంప్ డ్యూటీ కుంభకోణం జరిగింది. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ఎ.సురేంద్రబాబు తన కన్స్ట్రక్షన్ కంపెనీకి బ్యాంక్ రుణాలు పొందేందుకు, తన అనుచరుడిని దళారిగా మార్చి ఈ స్కామ్ చేశారు. గతంలో దేశవ్యాప్తంగా కలకలం రేపిన నకిలీ స్టాంప్‌ల స్కామ్‌లో, రాష్ట్రంలో టీడీపీకి చెందిన ఒక నాయకుడి ప్రమేయం బయటపడింది. మళ్లీ ఇప్పుడు అదే టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ స్కామ్ వెలుగు చూసింది.ఈ వ్యవహారం బహిర్గతం కావడంతో దాన్ని 'మీ-సేవ' నిర్వాహకుడైన బాబుపై నెట్టేసి బయటపడేందుకు టీడీపీ ఎమ్మెల్యే నానా తంటాలు పడుతున్నారు. నిజానికి ఈ స్కామ్‌లో కీలక పాత్రధారి టీడీపీ ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరుడు బోయ ఎర్రప్ప అలియాస్ 'మీ-సేవ బాబు'. ఎమ్మెల్యే అండదండలు లేకుంటే ఓ సాధారణ మీ-సేవా కేంద్ర నిర్వాహకుడు అంత రిస్క్ ఎందుకు తీసుకుంటాడు?

ఎమ్మెల్యే పదవికి సురేంద్రబాబు రాజీనామా చేయాలి:

42 ఏళ్ల అనుభవం ఉందని ఆడిటర్, మాకు 27 సంవత్సరాల అనుభవం ఉందని ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ చెబుతోంది. రెండు మూడు సంవత్సరాల క్రితం కొన్న స్టాంపులకు సంబంధించి మనం కడుతున్న డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరుతున్నాయో తెలుసుకోలేనప్పుడు ఆ అనుభవం ఉండి ఏం ప్రయోజనం?ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ మీద ఆధారపడి 20 వేల కుటుంబాలున్నాయని, అందువల్ల బురద జల్లొద్దని నీతులు చెబుతున్నారు. మీ మీద బురద జల్లాల్సిన అవసరం మాకు లేదు. స్కామ్ జరిగిందని మీరే చెబుతున్నప్పుడు మీ మీద బురద జల్లాల్సిన అవసరం మాకు ఎందుకుంటుంది?. ఒకవేళ ఎమ్మెల్యే సురేంద్రబాబు హంసలాగా స్వచ్ఛమైన వారైతే, వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోలీసుల దర్యాప్తునకు సహకరించాలి'మీ-సేవ' బాబుతో తనకేం సంబంధం లేదని ఎస్సార్సీ కంపెనీ యజమాని, టీడీపీ ఎమ్మెల్యే సురేంద్రబాబు చెబుతున్నారు. ఏం సంబంధం లేకుండానే పార్టీ ప్రచార కార్యక్రమాల్లో ఆయన మీతో తిరుగుతారా? ఆయన కొడుకు పుట్టినరోజున మీరు వెళ్లి కేకు తినిపించి వస్తారా? అలాగే మీ పుట్టినరోజుకి మీసేవ బాబు వచ్చి కేకు ఎందుకు తినిపించారు? అంతే కాకుండా మీరిద్దరూ కలిసి నారా లోకేష్‌ను ఎందుకు కలిశారు? మీ బంధాన్ని ధృవపర్చేలా సోషల్ మీడియాలో తిరుగుతున్న ఈ ఫొటోలన్నింటికీ ఏం సమాధానం చెబుతారు?.స్టాంప్ డ్యూటీ స్కామ్‌కు సంబంధించి 'మీ-సేవ' నిర్వాహకుడు బాబుతో పాటు, గొల్ల భువనేశ్వర్, మంజు, మోహన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అయిదు రోజులవుతున్నా, వారి అరెస్టు చూపలేదు. కోర్టులో హాజరుపర్చలేదు. దీంతో వారంతా ఎక్కడున్నారో అంతు చిక్కడం లేదు.

# భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయి

ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో.. ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్నిస్థాయిల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్రప్రభుత్వ సాయంతో ఏపీ ఫైబర్ నెట్‌ని పూర్తిగా పునరుద్ధరిస్తామని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టలను తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.978 కిలోమీటర్ల జాతీయ జలమార్గాలు, 57 నదులతో భారతదేశంలో అత్యంత జలసంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ఉండటం మనకు గర్వకారణమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీలో ఉన్న లోతట్టు జలమార్గాల ద్వారా సంవత్సరానికి 8 మిలియన్ టన్నుల సరుకును తరలిస్తున్నామని వెల్లడించారు. కడప, ముక్త్యాల, జగ్గయ్యపేటలలో సిమెంట్, విద్యుత్ ప్లాంట్లకు వ్యూహాత్మక అనుసంధానాలతో, మనం దీనిని ఏటా 14 మిలియన్ టన్నులకు పెంచడం, రహదారులపై ఒత్తిడిని తగ్గించడం, లాజిస్టిక్‌ల ఖర్చు తగ్గిస్తోందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అసలైన మల్టీమోడల్ కారిడార్‌లను అభివృద్ధి చేస్తోందని అన్నారు. పరిశ్రమలకు లోతట్టు ప్రాంతాల నుంచి ప్రపంచ మార్కెట్లకు సజావుగా అనుసంధానం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ అజెండా ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. నెల్లూరులో రూ.280 కోట్లతో నిర్మించిన షిప్పింగ్ హార్బర్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వం పోర్ట్‌లు, షిప్పింగ్ హార్బర్‌లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. వాటిని తిరిగి ఇప్పుడు నిర్మాణం చేసే విధంగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# గిరిజనులకు నివాస స్థలాలు అందజేయాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్

సిపిఎం పార్టీ పట్టణ నాయకులు కే శరత్





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బిడుగు కృష్ణ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** సూర్యలంక లో సముద్రం పక్కన నివాసం ఉంటున్న నిరుపేద ఎస్టీలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు బాపట్ల మండలం అడవి పంచాయతీ పరిధిలో గల సూర్యలంక గ్రామంలో గత 40 సంవత్సరాలు పైబడి 20 కుటుంబాలు యాచక వృత్తి ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించుకుంటూ మరికొందరు సముద్రం వెంట వేట చేసుకుంటూ సుమారు 20 కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉన్నారు. అనేక ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన నేటికీ వీరికి నివాస స్థలాలు ఇవ్వలేదు అధికారుల కార్యాలయాలు చుట్టూ తిరిగి అనేక పర్యాయాలు అర్జీలు అందించినప్పటికీ నివాస స్థలాలు నోచుకోని పరిస్థితి నేటికీ దయనీయంగా మారింది గత ప్రభుత్వం వీరు ఉంటున్నటువంటి స్థలంలోని గుడిసెలను పీకి వేసి అభివృద్ధి పేరుతో వీరినివాసాలను తొలగించిన పరిస్థితి ఉంది మరొక చోట ఏర్పాటు చేసుకున్నటువంటి వీరినివాసాలను ప్రస్తుతం ప్రభుత్వం పర్యాటకశాఖకు 27 ఎకరాల భూమిని అభివృద్ధి పేరుతో పేదలకు నివాసాలు కల్పించకుండా వీరి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేసి బడా కార్పొరేట్లకు అప్పజెప్పినారు సందర్భంగా కలెక్టర్ ఏర్పాటు చేసినటువంటి గిరిజనుల ప్రత్యేకమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులను కలిసి అర్జీ అందించగా అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్ సిపిఎం పార్టీ పట్టణ నాయకులు కే శరత్ మాట్లాడుతూ సూర్యలంకలోని సర్వే నెంబర్ 547 లలో 2 ఎకరాల 50 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందన్నారు ఆ భూమి ప్రస్తుతం కొందరు వ్యక్తుల చేతుల్లో ఆక్రమణకు గురికాగా మరి కొంత భూమి పత్రిక విలేకరులము అని చెప్పుకుంటూ స్థానికులను అధికారులను బెదిరించి వారు ఆక్రమించుకోవడం జరిగింది అన్నారు ఏదైతే మిగులు భూమి ఉందో ఆ భూమిని నిజమైన నిరుపేదలైనటువంటి ఎస్సీ ఎస్టీ ప్రజలకు నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించి పట్టాలు ఇవ్వవలసిందిగా అధికారులను విన్నవించుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శీను లక్ష్మి ఏసమ్మ, చామంచమ్మ తదితరులు ఉన్నారు

# చెత్త సేకరణపై అవగాహన కల్పించాలి



ఎంపీడీఓ రాజు వెల్లడి.

**ఆలమూరు,జూన్ 27(అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త సేకరణపై అవగాహన పెంచడం ద్వారా సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని రామచంద్రపురం డివిజనల్ పంచాయతీ అధికారి,ఎంపీడీఓ ఏ రాజు పిలుపునిచ్చారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీఎం ఎం.ధనరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన డ్వాక్రా యానిమేటర్లు, సమాఖ్య సభ్యుల సమావేశానికి ఎంపీడీఓ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలను చెత్త రహితంగా తయారు చేసి ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రతి రోజు ప్రత్యేక ప్రణాళికతో చెత్త సేకరణను అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న సంపూర్ణ పారిశుధ్యంపై డ్వాక్రా సంఘాలు గ్రామ పంచాయతీలకు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీఓ రాజు విజ్ఞప్తి చేశారు.

### రుణాలు తీసుకోండిబిసక్రమంగా చెల్లించండి

మండల వెలుగుశాఖ సహకారంతో అర్హులైన మహిళలందరూ డ్వాక్రా రుణాలు తీసుకోవాలని, అదేవిధంగా సక్రమంగా చెల్లించాలని ఎంపీడీఓ రాజు. ఏపీఎం ధనరాజు కోరారు. అనంతరం గ్రామాల వారీగా స్త్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికవరిని మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మహిళా శక్తి సంఘాలను పటిష్ట పరచాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్నీ ప్రజలకు చేరవేయాలని ఆయన పేర్కొన్నారు.

# ఎస్సై అశోక్ అంత్యక్రియలలో పాల్గొన్న డాక్టర్ చల్లా







**ఆలమూరు, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలోని కోదాడ పట్టణం వద్ద రహదారి ప్రమాదంలో అశువులు బాసిన ఎస్సై ముద్దాల అశోక్ భౌతిక కాయానికి గురువారం బంధు మిత్రులు కన్నీటి వీడ్కోలు నడుమ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన అశోక్ ఆలమూరు ఎస్సైగా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా ముగ్గురు కానిస్టేబుళ్లతో కలిసి కారులో హైదరాబాదు వెళుతుండగా కోదాడ సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో ఆయన, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ ప్రాణాలు కోల్పోయారు. అక్కడి నుంచి ఆయన భౌతిక కాయాన్ని స్వస్థలం నరసాపురం తీసుకొచ్చారు. మృతదేహాన్ని ఆయన ఇంటివద్ద కొంత సమయం బంధుమిత్రుల సందర్శనార్థం ఉంచారు.అశోక్ మృతితో ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగారు. ఎస్సై అశోక్ తండ్రి నరసింహారావు రైతు, తల్లి గృహిణి. వారిరువురూ గతంలోనే మృతిచెందారు. అశోక్ ఇద్దరు అన్నయ్యలూ ప్రభుత్వ ఉద్యోగులే. ప్రతిభ ఆధారంగా 2009లో ఎస్సైగా ఎంపికైన ఆయన వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఆయన తన అక్క కుమార్తె శ్రీవల్లీని వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు నవనీత్ ఇంజినీరింగ్ రెండో ఏడాది, చిన్నకుమారుడు విఖ్యాత్ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. దుఃఖంలో ఉన్న అశోక్ కుటుంబాన్ని ఓదార్చడం బంధుమిత్రులకు సాధ్యం కాలేదు.ఆయన మీద అభిమానంతో ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు నరసాపురం వెళ్ళి అశోక్ మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి అశోక్ అంత్యక్రియలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ మంచి పోలీస్ ఆఫీసర్ ని కోల్పోవడం చాలా బాధాకరమని,ఆయన అందర్ని మంచిగా పలకరించేవారని,ఎల్లప్పుడు బాధితులకు న్యాయం చెయ్యాలన్న తపన ఉండేదని,లా అండ్ ఆర్డర్ లో చాలా స్ట్రిక్ట్ గా ఉండేవారని,రెండు నెలలలో సిఐ ప్రమోషన్ పొందవలసిన ఎస్సై అశోక్ రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా విచారకరమని డాక్టర్ చల్లా దుఃఖాన్ని దిగమింగుతూ మీడియాతో అన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ




**జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు.శుక్రవారంనాడు స్థానిక ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు టర్నింగ్ సర్కిల్ నందు పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆదోని పట్టణంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు లక్షలాది రూపాయల ఫీజుల రూపంలో వసూళ్లు చేస్తూ పుస్తకాలు మరియు దుస్తులు అని ప్రత్యేక ఫీజుల రుసుములను వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఆదోని పట్టణంలోని పాఠశాలలు పూర్తిస్థాయిలో ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని అన్నారు. పర్యవేక్షణ చేయాల్సినటువంటి విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రులను ఫీజుల రూపంలో నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా స్పెషల్ ఫీజు స్కూల్ డే ,అన్యువల్ డే అంటూ డబ్బే ధ్యేయంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఆర్టీఈ చట్టాన్ని ఆదోని పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు జయకర్,కిరణ్,మహేష్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎం వి వి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన పాంగి వెంకట కృష్ణమూర్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం వివి ప్రసాద్ అన్నారు. శుక్రవారం గొలుగొండ మండలం రామచంద్రపురం కూడలిలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందిన పాంగి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు భార్య నాగమణి కుమార్తెలు ప్రణీత రమాదేవి కుమారులు నరేంద్ర లను నర్సీపట్నంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జడ్పిటిసి శుకల రమణమ్మ అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజు జిల్లా ఉపాధ్యక్షుడు రీముల చంద్రరావు తో పాటు పలువురు ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## హుకుంపేట టిడిపి అబ్జర్వర్ గా "తోట దొరబాబు"

సీఎం చంద్రబాబుకు నారా లోకేష్ కు కృతజ్ఞతలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికలు అబ్జర్వర్ గా అరకు నియోజవర్గం హుకుంపేట మండలానికి కొయ్యూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట వీర సత్యనారాయణ ( దొరబాబు)ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో దొరబాబు మాట్లాడుతూ తనపై ఎంతో ఉన్నాం నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతను సంస్థాగత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.. కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేసే వారికి ఎప్పుడు సముచిత స్థానం కల్పించి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసే వారికి తనలాంటి కార్యకర్తలకు ఇంతటి చదవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీగా వేపాడ ఎంపీపీ



**వేపాడ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో వివిధ హోదాలలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడగా అందులో శృంగవరపు కోట నియోజకవర్గం వేపాడ మండలానికి చెందిన ఎంపీపీ దొగ్గసత్యవంతుడుని రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ విశాఖ ఎమ్మెల్సీ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావులు నాపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీగా వమ్ము చేయకుండా సదా ప్రజలతో మమేకమై పార్టీ అప్పగించిన బాధ్యతా యుతమైన పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.ఇంతటి బాధ్యత అప్పజెప్పినటువంటి పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే వేపాడ మండల వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మల్లిశాల ఫిషర్ మెన్ సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇంజరపు రాజు

ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లి సాల ఫిషర్ మాన్ సొసైటీ చైర్మన్ ఎన్నికల్లో గ్రామానికి చెందిన ఇంజరపు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సెక్రటరీగాలింకల భీమరాజును బోర్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను సొసైటీ చైర్మన్ రాజు, సెక్రటరీ భీమరాజు సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారందరినీ శాలువాలు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసిన నవీన్. ఈ సందర్భంగా చైర్మన్ ఇంజరపు రాజు మాట్లాడుతూ నన్ను చైర్మన్ గా ఎన్నుకున్నా సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో మల్లి శాల ఫిషర్ మాన్ సొసైటీ మరింత అభివృద్ధి పదంలో నడిపిస్తానని సంఘ సభ్యులకు కావలసిన వలలు, చేపలు నిలవ చేసుకునే ఐస్ బాక్సులు, వ్యాపారం చేసుకునేందుకు అన్ని రకాల పనిముట్లు ప్రభుత్వం ద్వారా సమకూర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, పల్లికొండ భద్రం, ఇంజరపు దుర్గ బాబు, బస్వా చినబాబు, వేముల కొండ జోగారావు, గాలింకల నకులుడు, కొండేపూడి వెంకటరమణ శ్రీనివాసరావు, బండారు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ ఎరిష్ నూతన మందిర ప్రతిష్ట ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మెయిన్ రోడ్డు దేవి సెంటర్లో గల సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్-పేరిష్ నూతన మందిర ప్రతిష్ట ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముందుగా నవీన్ కు లూథరన్ చర్చి సంఘ సభ్యులు, చిన్నారులు, దైవజనులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నవీన్ కుమార్ చేతుల మీదుగా బాల్కనీ ప్రారంభించి దైవజనులందరూ ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరూ చక్కగా కూర్చుని ప్రార్థించుకునే విధంగా ఎంతో ఆహ్లాదకరంగా లూథరన్ చర్చి రెండవ అంతస్తు నిర్మాణం అతి మనోహరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, బస్వా చినబాబు, పిలా మహేష్, రాయి సాయి, తుమ్మల కిషోర్, సాంబత్తుల చంద్రశేఖర్, బద్ది సురేష్, నలమాటి ఆనంద్ దైవజనులు ఎస్ ఆర్ కె స్టీఫెన్ అధిక సంఖ్యలో క్రైస్తవులుపాల్గొన్నారు.

## జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా గరిమెళ్ళ శ్రీనివాస్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా గరిమెళ్ళ శ్రీనివాస్ బదిలీపై వచ్చి బాధ్యత స్వీకరించారు. అనంతరం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసేవాడినని బదిలీపై జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా రావడం జరిగిందని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు సహకారంతో రైతులకు సకాలంలో వ్యవసాయ శాఖ నుంచి వచ్చే అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) గండేపల్లి, జగ్గంపేట మండల వ్యవసాయ శాఖ అధికారులు రెడ్ల శ్రీరామ్, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం లో ఘనంగా బొజ్జా తారకం 86వ జయంతి వేడుకలు



**ముమ్మిడివరం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మానవ హక్కుల యోధుడు స్వర్గీయ బొజ్జా తారకం అని ఆర్ పి ఐ రాష్ట్ర కార్యదర్శి పెనుమాల సుధీర్ కొనియాడారు. ముమ్మిడివరం, పోలమ్మ చెరువు ఆవరణలో మానవ హక్కుల యోధుడు హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాది స్వర్గీయ బొజ్జా తారకం 86వ జయంతి సందర్భంగా తారకం నిలువెత్తు శిలా విగ్రహానికి ఆయన అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చుండూరు, కారంచేడు, లక్ష్మీపేట ఘటనల్లో హైకోర్టులో తక్కువ శిక్షలు పడ్డ దోషులకు సుప్రీంకోర్టులో యావజ్జీవ కారాగార శిక్ష వేయించిన ధైర్యశాలి బొజ్జా తారకం అని పలువురు వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, మట్టా వెంకట్రావు, దాసరి సత్యనారాయణ, అబ్బులు మాస్టర్ , జనిపెల్ల సత్యనారాయణ, వడ్డి శ్యాంప్రసాద్, యలమంచిలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అంజర్వర్ గా చిరంజీవి ఎన్నిక



**జి.మాడుగుల జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** అరకు మండల ఎన్జికల్ అంజర్వర్ గా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వంజారి చిరంజీవి ను నియమించడం హర్షణీయమన్నారు. రాబోయే ఎన్నికలకు మండలంలో టీడీపీ గెలుపు కోసం కృషి చేస్తానని చిరంజీవి అన్నారు. మండలంలో కూటమి నాయకులను కలుపుకొని పని చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ అరకు లో గెలుపు తధ్యమని ఆయన అన్నారు.

# చింతలపూడిలో పూరి గుడిసె దగ్ధం

సర్వం కోల్పోయిన అగ్ని బాధితులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలో చింతలపూడి పంచాయతీ లిబర్టీ గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరీ గుడిసె కాలి బూడిదయ్యింది. లోపర్తి గ్రామానికి చెందిన తూపే బంగారు రాజు అనే వ్యక్తికి చెందిన పూరిగుడిసెలో ప్రమాదవశాస్తూ అగ్ని నిప్పులు తాటాకులపై పడి మంటలు చెలరేగాయి. దీంతో పూరి గుడిసె మొత్తం కాలి బూడిదయ్యింది. అగ్ని బాధితులకు పట్టు బట్టలు తప్ప ఇంట్లో ఉన్న సామాగ్రి తిండి గింజలు బట్టలు కాలిపోయాయని బాధ్యతలు తెలిపారు. ప్రభుత్వం తమను అన్ని విధాలుగా ఆదుకొని పక్కా గృహం మంజూరు చేయాలని అగ్ని బాధితులు కోరుతున్నారు

# అసువులు బాసిన అమరవీరులకు నివాళి

ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సెన్ లకు ఘన నివాళులు అర్పించిన సీనియర్ కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు.



**ఆలమూరు,జూన్ 27(అఖండ భూమి న్యూస్):** విధినిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో అసువులు బాసిన ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సెన్ జీవన్ల మృతి పట్ల సీనియర్ కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరులో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద అశువులు బాసిన పోలీసుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలమూరు మండలానికి ఎస్సైగా వచ్చిన అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందుతూ అందరినీ ఆప్యాయంగా పలకరించే ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సెన్ మృతి అందరినీ కలచివేసిందని అన్నారు. ఒక మంచి అధికారిని కోల్పోయామన్నారు. ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిదని అన్నారు. అనంతరం వారికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలియజేస్తూ మండలంలోని పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సూర్యచంద్రరావు, న్యాయవాది బూలా మహాలక్ష్మి,ప్రెస్ క్లబ్ సభ్యులు కే పూర్ణారెడ్డి, వడ్డీ గంగాధర్,గుండపు గోపాలకృష్ణ, గంటా మధు, యర్రంశెట్టి ఏసుదాసు, పండి సురేష్ గౌడ్, సిద్దిరెడ్డి నాగబాబు, కొలపర్తి సురేష్, జెడ్డా పరీష్ బాబు, ఉండమట్ల శివరామ్, పెట్టా రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ స్వామిని సన్మానించిన పాత్రికేయులు




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏపీ యు డబ్ల్యూజే యూనియన్ పాత్రికేయులు ఏడి బాబు శెట్టి శివ సత్యనారాయణ మరియు నర్సీపట్నం సీనియర్ జర్నలిస్టులు కలిసి శుక్రవారం తుని రైల్వే స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీ యు డబ్ల్యూజే కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సీనియర్ పాత్రికేయులు సి హెచ్ ఎల్ స్వామిని అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరాడ చంద్రరావుని తుని రైల్వే స్టేషన్లో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజవర్గం సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు

# కుండలేశ్వరం ప్రధాన పంట కాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులు



**కాట్రేనికోన జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** బొబ్బర్లంక - పల్లంకుర్రు ప్రధాన పంట కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిన గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టారు. కాట్రేనికోన మండలం, పల్లంకుర్రు శివారు ప్రాంతానికి సాగునీరు చేరేలా కుండలేశ్వరం వంతెన వద్ద గుర్రపు డెక్కను తొలగిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతున్న కుండలేశ్వరం వృద్ధ గౌతమి నది చెంతన ఉన్న ప్రధాన పంట కాలువలోని వంతెన వద్ద కొన్ని రోజులుగా చెత్త నిలవ ఉండడంతో పాటు జంతు మృతదేహాలు కూడా ఇక్కడ చిక్కుకు పోవడంతో దుర్వాసన వెదజల్లుతూ భక్తులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలోస్పందించిన కాట్రేనికోన మండల వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకాశం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలువలో గుర్రపుడెక్క, చెత్త తొలగింపు పనులు చేపట్టారు. చెత్త తొలగింపు పనులను దొంతికుర్రు, పల్లంకుర్రు నీటి సంఘాల అధ్యక్షులు రంగరాజు, వెంకటేశ్వరరావు గెద్దనపల్లి సర్పంచ్ కృష్ణంరాజు పర్యవేక్షించారు.

# కె కోడా పల్లి లో పరిశుద్య పనులు



**జి.మాడుగుల, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రతి గ్రామ%శీ% లో పారిశుధ్య పనులు నిర్వహించాలని ఎంపీ డి ఓ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కె కోడాపల్లి పంచాయతీ కేంద్రంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి, దుఖనా దారులకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చేత వేర్వేరుగా సేకరించాలని అన్నారు. దుఖనా దారులకు ఈ మేరకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్డ్ సభ్యులూ పీసా కమిటీ పలువురు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుడు మృతి



**జి.మాడుగుల, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్యంతో పంచాయతీ వార్డు సభ్యుడు మృతి చెందాడు. నుర్మతి పంచాయతీ వాడపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు పాంగి కొండబాబు శుక్రవారం మృతి చెందాడు. ఈయన మృతి పట్ల సర్పంచ్ తల్లె సూరిబాబు, పలువురు సంతాపం తెలియ జేశారు.

# అవార్డు గ్రహీత ఎంపీడీవో ఏ రాజు కి ఘన సన్మానం



**ఆలమూరు,జూన్ 27(అఖండ భూమి న్యూస్):** యోగ కార్యక్రమాలు నిర్వహణలో ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు కు జిల్లా ఉత్తమ అవార్డు లభించిన విషయం విదితమే.జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ చేతులమీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్లు,సమాఖ్య సభ్యులు డిఎల్పీవో,ఎంపిడివో ఏ రాజు ని ఘనంగా సన్మానించారు.

# రెండు బైకులు డీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



శోకసంద్రంలో కుటుంబ సభ్యులు తోటి ఉపాధ్యాయులు





బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఉపాధ్యాయుడు పివి కృష్ణమూర్తి మృతదేహాన్ని ఏ టి డబ్ల్యూఓ క్రాంతి కుమార్, ఎంఈఓ రాంబాబు, నాగభూషణం నడిం పాలెం, ప్రధానోపాధ్యాయులు బాలన్న, సోమయ్య, కిరణ్, సింహాచలం, సత్యనారాయణ, పలువురు ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘ నేతలు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

**కొయ్యూరు ( గొలుగొండ) అల్లూరి జిల్లా జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** ఎదురెదురుగా రెండు బైకులు బలంగా ఢీకోవడంతో ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం నడింపాలెం బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పీవీ కృష్ణమూర్తి(53) ప్రతిరోజు మాదిరిగానే తన నివాస గ్రామమైన లక్ష్మీపురం (నర్సీపట్నం సమీపంలో) నుండి బైక్ పై వస్తున్నారు. అయితే అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన కన్నారి నిషి ( 17) చింత ప్రదీప్ ( 18) అనే యువకులు కృష్ణ దేవి పేట లో వైద్య సేవలు పొందేందుకు వచ్చి తిరుగు వెళ్తున్న సమయంలో రామచంద్రపురం కూడలి సమీపంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి బైక్ తో బలంగా ఢీకొడంతో ఉపాధ్యాయుడు పివి కృష్ణమూర్తి తల , ముఖం భాగంలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి స్వగ్రామం చింతపల్లి మండలం తాజంగి గ్రామం కాగా ఈయనకు భార్య నాగమణి ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. కుమార్తె ప్రణతి కూడా ఉపాధ్యాయురాలు అలాగే మరో కుమార్తె రమాదేవి ఇటీవల డిఆర్డిఏ కి ఎంపిక అయింది. కుమారుడు నరేంద్ర ప్రైవేటుగా ఉద్యోగం చేస్తున్నారు. ప్రమాదానికి కారుకులైన ప్రదీప్, రిషి లకు స్వల్ప గాయాలు కావడంతో కృష్ణ దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించారు. కృష్ణ దేవి పేట ఎస్సై వై తారకేశ్వరరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రామారావు తెలిపారు.

**ఏ టి డబ్ల్యూ ఓ ఎంఈఓ లు, ఉపాధ్యాయులు సంతాపం**

# సీపీఐ మండల కార్యవర్గ సమావేశం

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు




**గొలుగొండ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండల సిపిఐకార్యవర్గ సమావేశం శుక్రవారం కృష్ణదేవిపేటలోని అల్లూరి పార్క్ వద్ద పార్టీ అధ్యక్షుడు మర్రి బాబులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతతత్వ దాడులను ప్రోత్సహిస్తూ,ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులు,గిరిజనులు, పోలీసు కుటుంబాల ప్రాణాలతో చెలగాటమాడుతోందని రామునాయుడు ఆరోపించారు.చర్చలకు అవకాశం ఇవ్వకుండా వారిని చంపడం మానవత్వానికి విరుద్ధమని,అమిత్ షా వంటి నేతల క్రూరత్వంపై ప్రజలు,మేధావులు, విద్యార్థులు,యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల పేరుతో అధిక విద్యుత్ బిల్లుల భారం మోపుతూ,అదానీ,అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలతో చేతులు కలిపి ప్రజలపై ఆర్థిక ఒత్తిడి తెస్తున్నారని కేంద్ర,గత వైసిపి ప్రభుత్వాలను తప్పుపట్టారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ఇదే విధానాలను కొనసాగిస్తోందని ఆక్షేపించారు.ఎన్నికల హామీల్లో భాగమైన సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని,గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల ప్రజల మద్దతు తగ్గిందని వ్యాఖ్యానించారు. ప్రజల నమ్మకాన్ని చూరగొనేందుకు కూటమి ప్రభుత్వం పథకాలను విస్తృతంగా అమలు చేయాలని,అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.గురుబాబు,సీనియర్ నాయకుడు మేకా సత్యనారాయణ, మండల కార్యదర్శి జి.రాధాకృష్ణ, మహిళా సమాఖ్య కార్యదర్శి డి.భవాని,కార్యవర్గ సభ్యులు మేకా భాస్కరరావు,లోకరపు అప్పలనాయుడు,గూనూరు సత్యనారాయణ,గోల్గొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి.. ప్రధాన సమస్యలపై మంత్రి లోకేశ్ తో చర్చించాను: ఎమ్మెల్యే ప్రత్తిపాటి



గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారిని

కూటమిప్రభుత్వం చట్టప్రకారం శిక్షిస్తుందని లోకేశ్ తెలిపారు

తల్లికి వందనం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు లోకేశ్ చెక్ పెట్టారు

**చిలకలూరిపేట జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** నేడు ఉదయం లోకేశ్ ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి... గత ప్రభుత్వ దోపిడీ.. అనాలోచిత చర్యలతో నియోజకవర్గానికి జరిగిన నష్టంపై చర్చించాను అని ప్రత్తిపాటి తెలిపారు.అదేవిధంగా యువగళం సమయంలో పలు సమస్యల్ని లోకేశ్ కు తెలియచేశాను. నేడు మరోసారి వాటి పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే దృష్టిసారించేలా చొరవ తీసుకోవాలని ఆయన్ని అభ్యర్థించాను అని. కొండవీడుకోటను సందర్శించి, దాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై మీ ఆలోచనలు, కేంద్ర...రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి చారిత్రకపర్యాటక ప్రదేశానికి తగిన గుర్తింపు వచ్చేలా చూడాలని లోకేశ్ ను కోరాను అని అన్నారు. దానిపై ఆయన వెంటనే తన సమ్మతి తెలియచేశారు.

గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు ఇప్పటికీ చట్టాన్ని ఖాతరు చేయకుండా వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ యథేచ్ఛగా కూటమి ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని. వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరాననీ. దానిపై ఆయన స్పందిస్తూ .. తప్పుచేసిన వారెవరూ న్యాయస్థానాల నుంచి తప్పించుకోలేరని, కాలాతీతమైనా కచ్చితంగా వైసీపీ కాలకేయులకు తగిన శిక్ష పడుతుందని స్పష్టంచేశారు. 'కార్యకర్తే అధినేత' నినాదం పార్టీ శ్రేణులకు తగిన గుర్తింపునిచ్చిందని, సూపర్-6 అమలైతే టీడీపీ.. కూటమిప్రభుత్వానికి ప్రజల్లో మంచి మైలేజ్ వస్తుందని లోకేశ్ కు తెలియచేశాను.

**తల్లికి వందనంతో వైసీపీ చౌకబారు విమర్శలకు లోకేశ్ చెక్ పెట్టారు..**

తల్లికి వందనం పథకం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు చెక్ పెట్టారని లోకేశ్ ను అభినందించడం జరిగింది. ఇటీవలే పథకం అమలుపై స్వయంగా మహిళల అభిప్రాయాలు తెలుసుకున్నానని..వారు ప్రభుత్వంపై, ముఖ్యంగా తమ పనితీరుపై ఎంతో సంతోషంగా ఉన్నారని లోకేశ్ కు తెలియచేశాను. ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నూతన సంస్కరణ లపై లోకేశ్ ను అడిగి తెలుసుకున్నాను. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి..సంక్షేమాన్ని లోకేశ్ కు తెలియచేశాను. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా త్వరలో నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల గురించి ఆయనతో చర్చించాను." అని ప్రత్తిపాటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# గ్రామాలలో మౌలిక వసతులపై కార్యదర్శులు దృష్టి సారించాలి

ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ.



**వేపాడ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. సూర్యనారాయణ అన్నారు. మండలంలోని పాటూరు సోంపురం సింగరాయి గ్రామాలను శుక్రవారం ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం సీజన్ వర్షాకాలం కావడంతో గ్రామాల్లో మురుగు నీరు నీల్వ లేకుండా చేసి కాలువల్లో పూడికతీత, తీయించి,బ్లీచింగ్ చల్లించాలన్నారు. అలాగే రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలని, వీదులలో చెత్త లేకుండా శుభ్రంగా చేయించాలని, గృహాల చుట్టూ పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శిలకు సూచించారు. పాటూరు గ్రామం లో ఇంటింటి కొళాయి కలెక్షన్, శానిటేషన్ పరిశీలన పిడబ్ల్యూఎస్ త్రాగు నీటి వాటర్ ట్యాంక్ పరిశీలన డ్రైనేజీని పరిశీలించారు. అలాగే సింగరాయిలో సచివాలయ సిబ్బంది హాజరు పరిశీలించి, సకాలంలో విధులకు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంక్ క్లోరినేషన్ క్లీనింగ్ చేయించాలన్నారు. అలాగే మంగళవారము నుంచి శుక్రవారం వరకు తడి చెత్త - పొడి చెత్త సేకరణ కొరకు గ్రీన్ అంబాసిడర్స్ తో సచివాలయ సిబ్బంది, వి.ఓ.ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు లతో రూట్ మ్యాప్ తయారు చెయ్యవలసింది గా ఆదేశించారు. కాలువలు పూడిక తియ్యమని గ్రీన్ అంబాసిడర్స్ కి ఆదేశించారు.సోంపురం రైతు సేవా కేంద్రం, సోంపురం సచివాలయం పరిసరాల పరిధిలో శానిటేషన్ చెయ్యవలసింది గా గ్రీన్ అంబాసిడర్స్ ను ఆదేశించారు చెత్త సేకరణ రిక్షాబండ్లు ఉపయోగంలోకి తీసుకురావాల్సింది గా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఈఓపిఆర్డి రవికుమార్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



# గంగవరం గ్రామ ఆడపడుచులు చేతులు చేతుల మీదుగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం



**జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** గంగవరం గ్రామంలో మోటూరు సన్యాసి సోమనమ్మ దంపతులు ఈ యొక్క గ్రామంలో నివసిస్తూ ఉన్నారు ఈ కుటుంబం మా చిన్నన్నటి నుంచి మేము చూస్తున్నాం గానీ కష్టం నుంచి ఎటువంటి మార్పు కూడా కలగలేదు ఆ కుటుంబానికి ఇబ్బందులు చూస్తుంటే ప్రతి ఒక్కరూ కూడా చాలా బాధాకరమైన విషయం అటువంటి కుటుంబానికి ఉండడానికి ఇల్లు కూడా లేని పరిస్థితి గ్రహించిన గ్రామ సర్పంచ్ సైపురెడ్డి కనకలక్ష్మీ రమణ ముందడుగు వేసే ఇంటి పనిని ప్రారంభించారు ఇంటి పని దిగావ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా గంగవరం ఆడపడుచులు మన వంతు సహాయం మనం చేయాలనే ఒక మంచి సేవా దృపత్రంతో ముందడుగు వేసి మన వంతు సహాయం మనం చేయాలని ఒక మంచి ఆలోచనకు వచ్చారు వాళ్లు ఉన్నటువంటి టీం ఏదైతే ఉందో ఆ టీం సభ్యులంతా కలిసి ఆ కుటుంబానికి ఇంటిదగ్గర ఉపయోగపడే నిత్యవసర సరుకులు 50 కేజీలు రైస్ ఇంటికి నెలకు సరిపడా సరుకులు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసే విధంగా మేము ముందడుగు వేయడానికి ఆ భగవంతుడు దివ్య ఆశీస్సులు మాకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని గంగవరం గ్రామ ఆడపడుచులు అందరూ కూడా పేర్కొన్నారు

అఖండ భూమి

శనివారం 28-06-2025

# లయన్స్ క్లబ్ లు తమ సేవలను విస్తరించాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి




**సూర్యాపేట, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** లయన్స్ క్లబ్ లు తమ సేవలను విస్తరించాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు సహాయం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి సహాయం చేయాలని అన్నారు. సూర్యాపేట లయన్స్ క్లబ్ నందు సభ్యుల సంఖ్యను పెంచుకోవాలని అన్నారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు సభ్యులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడ పాల్గొంటె కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్ దారా క్రకృష్ణారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని, సూర్యాపేట లో లయన్స్ కంటి ఆసుపత్రి ద్వారా తక్కువ ధరలో కంటి ఆపరేషన్ లు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లో గత యాభై సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ లు తమ సేవలను అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సూర్యాపేట నూతన అధ్యక్షులుగా మిర్యాల సుధాకర్, కార్యదర్శి గా గుండా లక్ష్మయ్య, కోశాధికారి గా పాశం అనంతరావు , వైస్ ప్రెసిడెంట్ లుగా ఈగ దయాకర్ గుప్త, యర్రంశెట్టి ఉపేందర్, జాయింట్ సెక్రటరీ గా చెరకు కృష్ణ గౌడ్ జెడ్ సి గా కె. లక్ష్మారెడ్డి, ఐ డొనేషన్ కమిటీ సభ్యులు గా వెంపటి శబరినాధ్, మీలా వంశిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ మాజి ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, చిలుకూరి రామకృష్ణ, గట్టుపల్లి అశోక్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, కొండపల్లి రేణుక, కొండపల్లి లక్ష్మారెడ్డి, వుప్పల రాజేంద్రప్రసాద్, రాచర్ల కమలాకర్, బండారు రాజా, పటేల్ నరసింహ రెడ్డి, పెండెం చంద్రశేఖర్, నూకల వెంకటరెడ్డి, తోట శ్యామ్, యామా రామ్మూర్తి, మద్రు హనుమంతరావు, మిర్యాల రామ్మూర్తి, మిర్యాల వెంకటేశ్వర్లు, బిక్కుమల్ల క్రిష్ణ , ఇరిగి కోటేశ్వరి,ప్రమీల తదితరులు పాల్గొన్నారు. లయన్ కట్టాఎల్లారెడ్డి, గుండా రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్ లు కార్యక్రమం కు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

# వీధి కుక్కలు, కోతుల నుండి మూగజీవాలు ప్రజల ప్రాణాలను ప్రభుత్వం కాపాడాలి







## కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి...

**గుండాల జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామాలలోని వీధి కుక్కలు, కోతుల నుండి మూగజీవాలు, ప్రజల ప్రాణాలను ప్రభుత్వమే కాపాడాలని గొర్రెల మేకల పెంపకం ధ్యాన సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు గుండాల మండలం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సదస్సు మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి గవ్వల కుమారస్వామి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గొర్రెల, మేకల పెంపకం దారులకు గ్రామాలలోని ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు భూములలో గొర్ల షెడ్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం ఉచిత మందులను డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 559 ప్రకారం ప్రభుత్వ భూములలో మూగజీవాలను మేపుకోవడానికి ఉన్న జీవోను గ్రామస్థాయిలలో అమలు చేయాలని అన్నారు. అమ్మ తల్లి శ్రీకాలను వేయించాలని చెప్పారు. వీధి కుక్కల నుండి గొర్లను, గొర్ల కాపలను కాపాడి, గొర్రెల దొంగలను కాపాడేందుకు నిరంతర పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, మూగజీవాల దొంగతనాల నివారణ కోసం ప్రత్యేక పోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించి, మరణించిన గొర్రెల కాపర్లకు పది లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దేపురం రాజు, నాయకులు మాదరబోయిన నడిపి మల్లయ్య, బండ బుగ్గ రాములు, కాలే మల్లయ్య, దేవనబోయిన గోపాల్, కాలే దర్గా మల్లేశం, బట్టమేకల సత్తయ్య, కంబాల దేవేందర్, జిట్ట సత్తయ్య, నునుబాల రాజు, సీత కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు వెంటనే ప్రారంభించాలి

## డివైఎఫ్ఐ డిమాండ్...

**భువనగిరి జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ సమీకృత వ్యాపార సముదాయాన్ని వెంటనే ప్రారంభించి, వ్యాపారస్తులు లావాదేవీలు చేసుకునే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండి సలీం లు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు వారు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత వ్యాపార సముదాయ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక వ్యాపారస్తుల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమీకృత వ్యాపార సముదాయాన్ని నిర్మించినట్లు గుర్తు చేశారు. శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఆ నిర్మాణాన్ని పెండింగ్లో పెట్టి పూర్తి చేయలేకపోయారని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ వలన అసంపూర్తిగా నిలిచిపోయిన పనుల వలన ప్రస్తుతం ఆ సముదాయం ఉపయోగం లోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను వేగవంతం చేసి ఉపయోగంలోకి తీసుకు రాకుండా జాప్యం చేస్తుందని ఆరోపించారు. అనేక మంది చిరు వ్యాపారస్తులు ప్రస్తుతం రోడ్లపై వ్యాపారాలు చేసుకుంటూ తమ జీవనం సాగిస్తున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని చెప్పారు. పాలక ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అని అన్నారు. ఇతర నియోజకవర్గాలలో ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కేంద్రాలను ప్రారంభించి వినియోగంలోకి తీసుకువచ్చారని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న మార్కెట్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు నాయకులకు ఇబ్బంది ఏమిటో చెప్పాలని నిలదీశారు. వెంటనే ఎమ్మెల్యేఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ప్రారంభించి ఉపయోగం లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకుంటే వ్యాపారస్తులతో కలిసి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ రియాజ్, నరేష్, ఎండి సాజిద్, సోహెల్, సయ్యద్ ఆమన్, తదితరులు పాల్గొన్నారు.....




# అమరవీరుల తమ సమాజ నిర్మాణం కోసం ప్రజా పోరాటాలను నిర్మించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి పిలుపు...



**జనగామ న్యూస్ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం తమ యావత్ జీవితాలను ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన అమరవీరుల ఆశయాలను నిజం చేసేందుకు పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలను నిర్మించి, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు జనగామ జిల్లా కేంద్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఎం నాయకులు అమరజీవి ఆకుల పెంటయ్య 13వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆకుల పెంటయ్య చూపిన పోరాట పటిమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదిగా పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసిరెడ్డి నరసింహారెడ్డి ప్రధాన అనుచరుడిగా ఆకుల పెంటయ్య పనిచేస్తూ నాటి దళాలను, ప్రజా పోరాటాలను ముందుకు తీసుకువెళ్లడంలో ఆయన ఎనలేని ప్రతిభ కనబరిచారని చెప్పారు. జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన ఆయన జనగామ పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, తనదైన శైలిలో పనిచేశారని తెలిపారు. జనగామ పట్టణంలో హమాలీ కార్మిక సంఘం ఏర్పాటు, ఇతర కార్మిక హక్కుల కోసం సంఘాలను ఏర్పాటు చేసి వారి పక్షాన ఉద్యమించిన గొప్ప కార్మిక పక్షపాతి అని అన్నారు. నేడు కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి సమసమాజ నిర్మాణం కోసం పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల పెంటయ్య కుమారుడు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల వేణుగోపాలరావు, హమాలీ యూనియన్ అధ్యక్షులు గుండెల్లి రాజు, సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి, సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, జిల్లా నాయకులు చందు నాయక్, ఎండి అజారుద్దీన్, సీనియర్ నాయకులు రమావత్ మిర్యా నాయక్, బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగొని సుమ, నాయకులు కచ్చ గళ్ళ వెంకటేష్, ఎండి మైబెల్లి, మాదాస్ సుధాకర్, వరలక్ష్మి, రజిత, పద్మ, రేణుక, గంగరబోయిన మల్లేష్, రాజ్, తదితరులు పాల్గొన్నారు.....

# జులై 7న ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలలి







## ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు...

**రాజపేట జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, అడుగు వర్గాల కేంద్ర బిందువు మందకృష్ణ మాదిగ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మార్పీఎస్ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కుర్రారం, బేగంపేట గ్రామాలలో వేరువేరుగాని వహించిన సమావేశాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాగిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అలగారిన కులాల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించిదని చెప్పారు. ప్రతి సామాజిక వర్గం తమ ఆస్తిత్వాన్ని చాటుకోవడానికి మందకృష్ణ మాదిగ చూపిన మార్గంలో సామాజిక సంఘాలను ఏర్పాటు చేసుకొని పోరు బాటలోకి వచ్చారని తెలిపారు. తమ సామాజిక వర్గాలకు కావలసినంత ప్రోత్సాహకారాన్ని, సహకారాన్ని మందకృష్ణ మాదిగ అందిస్తూ, మరింత ప్రోత్సాహకాన్ని అందించి పొందుకు నడిపించేందుకు శక్తివంచ లేకుండా కృషి చేశారని అన్నారు. ఎమ్మా ర్పీ ఉద్యమం కేవలం మాదిగ సామాజిక వర్గానికే పరిమితం కాకుండా అణగారిన అన్ని సామాజిక వర్గాల సంక్షేమం కోసం పోరాటాన్ని నడిపిందనించారు. మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితంగానే ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాల లాంటి అనేక హక్కులను గొప్ప పోరాట యోధులు అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం అన్ని సామాజిక వర్గాలకు ఫలితాలు పొందినట్లు చెప్పారు. సమస్త అనగారిన సామాజిక వర్గాలకు మందకృష్ణ మాదిగ కేంద్ర బిందువుగా నిలిచి హక్కులు సాధించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణ సామాజిక వర్గాలకు మహాజనులుగా ఏకమై తెలంగాణ రాజకీయాల్లో మూడో పద్యం శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అన్నగారిన వర్గాలకు రాజ్యాధికారం దిశగా అన్ని సామాజిక వర్గాలు ఏకమై ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయవంతమైన విషయాన్ని గుర్తు పెట్టుకొని పోరాటాలలోకి రావాలని పిలుపునిచ్చారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను అన్ని గ్రామాలలో విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, అల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, బేగంపేట, కుర్రారం గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు గంపల యాదగిరి మాదిగ, మేడి శ్రీనివాస్ మాదిగ, భూపతి యాదగిరి మాదిగ, సల్లూరి మహేందర్ మాదిగ, ఢిల్లీ అలా బిక్షపతి మాదిగ, జూకంటి యాదగిరి కురుమ, మేడి ఆనంద్ మాదిగ, గంధ మల్ల మరియ మాదిగ, సల్లూరి రేణుక మాదిగ, కొమ్ము సత్యం మాదిగ, బిచ్చల బాబు మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా బంగారమ్మ తల్లి పసుపు కుంకాల పండగ

## మొక్కులు చెల్లించుకున్న చామలాపల్లి గ్రామస్తులు





**వేపాడ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని చామలాపల్లి గ్రామ ఇలవేల్పు దేవత బంగారం తల్లి పసుపు కుంకాల పండగ శుక్రవారం చామలాపల్లి గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. బంగారం తల్లి ఆలయం నిర్మించి 5వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ కోల సతీష్ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామం నుండి ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో మందుగుండు సామాగ్రితో గుడి వద్దకు పసుపు కుంకాలతో చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ప్రతి ఏడాది వరి విత్తనాలు వేసే ముందు ఈ పండగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తద్వారా వరి ఉబాలాలకు అమ్మవారి కరుణించాలని మొక్కులు చెల్లించుకున్నట్లు గ్రామస్తులు వ్యవసాయ రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానానికి హుండీల లెక్కింపు ద్వారా భారీగా ఆదాయం



**శ్రీశైలం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానానికి,27.06.2025,న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 4,78,54,975/- నగదు రాబడిగా లభించింది. ఇందులో ఆలయాల హుండీల ద్వారా రూ.4,70,34,342/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండీల ద్వారా రూ.6,20,633/- లు మొత్తం వెరసి రూ.4,78,04,875/- లు లభించాయి. ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 31 రోజులలో 26.05.2015 నుండి 26.06.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే అన్నప్రసాద వితరణ హుండీల రాబడిని భక్తులు (17.02.2025 నుండి 26.06.2025 వరకు) సమర్పించడం జరిగింది. యుఎస్ఏడాలర్లు.121,సౌదీరియాల్స్218- కువైట్ దినార్స్ మలేషియారింగిల్స్, సింగపూర్ డాలర్లు, 35- ఇంగ్లాండు పౌండు హంకాంగ్ డాలర్లు 10- కెనడా డాలర్లు 600 శ్రీలంక రూపీస్. 145 -యు.ఏ.ఈ దిర మ్స్, 70 20- ఏ.యు.ఎస్ డాలరు,30 15 - యూరోప్, మొదలైనవిదేశీకరెన్సీకూడా ఈహుండీలలెక్కింపులోలభించాయి. కాగా అప్లైజర్ దాని కారణంగాఈరోజు జరిగిన హుండీల లెక్కింపులో బంగారు,వెండి లెక్కించలేదు. లభించిన బంగారు,వెండిని కూడా తిరిగి హుండీలోనేసమర్పించడం జరిగింది. పటిష్టమైనభద్రతా ఏర్పాట్లమధ్య సీసీ కెమెరాల నిఘాతోఈ,లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ. ఎస్.మోహన్,జిల్లాదేవదాయశాఖఅధికారి, నంద్యాల,పలువిభాగాలయూనిట్ అధికారులు,పర్యవేక్షకులు,సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారురని శ్రీశైల దేవస్థానంఈవోయం,శ్రీనివాసులు తెలిపారు.,,

# నారుమడులు తయారీలో రైతులు నిమగ్నం

## దమ్ము పట్టి విత్తనాలు వేస్తున్న రైతులు.




**వేపాడ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వ్యవసాయ రైతాంగం నారుమడులు తయారీలో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది ఋతుపవనాలు ముందుగా రావడంతో రైతులు వ్యవసాయ పొలాల్లో నారుమడులు తయారు చేసుకునేందుకు అదును ఇవ్వకపోవడంతో పొలాల్లో నీరు ఎక్కువ ఉన్నందున నేటి వరకు నారుమడులు సిద్ధం కాలేదు.కాగా జూన్ నెల ఆఖరి దశకు చేరడంతో వరి నారు వేసేందుకు కాలం అతీతం కావడం వలన రైతులు నారుమడులు ఆరుతడి దుక్కు దున్ని వరి విత్తనాలు వేసేందుకు ఆదును ఇవ్వకపోవడంతో విత్తనాలు వేసేందుకు ఆలస్యం అవుతుందని వ్యవసాయ రైతులు దమ్ముపట్టి నారుమడిలో ఉన్న గడ్డిని మహిళలచే తొలగించి వరి విత్తనాలను వేస్తున్నారు. కాగా 20 రోజుల్లో నారు ఎదుగుదలకు వస్తుందని,వరి నాట్లు వేసేందుకు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**వేపాడ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని నీలకంఠ రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సన్మానం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఏ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన హెచ్ఎం సిహెచ్. వెంకటరావు, బి. శ్రీనివాసరావు, షేక్. సలీంలను ఘనంగా సన్మానించారు అనంతరం వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. అలాగే పాఠశాలకు బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమములో పాటశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు, సి ఆర్ పి లు. వి సునంద, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూన్ 30 వరకు సన్న బియ్యం పంపిణీ




**సూర్యాపేట, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు,లబ్ధిదారులకు ప్రస్తుతం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం జూన్ మాసంతో పాటు జూలై ఆగస్టు నెలలకు గాను మూడు మాసముల సన్నబియ్యం పంపిణీ జూన్ 30వ తారీకు చివరి రోజుగా తెలియపరచడైనది. బియ్యం పంపిణీ విషయంలో తదుపరి ఎలాంటి పొడగింపు ఉత్తర్వులు లేనందున డీలర్లు అందరూ మీ మీ గ్రామాలలోని లబ్ధిదారులకు తెలియజేయగలరని, అదేవిధంగా లబ్ధిదారులు కూడా మీకు రావలసిన మూడు మాసముల సన్న బియ్యమును ఈనెల అనగా 30.06.2025 వ తారీకు వరకు సంబంధిత డీలర్ షాపులో తీసుకోగలరని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటన లో తెలిపారు.

# "వెలుగులో కొస్తున్న ఇంద్ర ప్రస్త వెంచర్ మోసాలు"

## -మూడు ఎకరాల 28 గుంటల స్థలంలో వెంచర్

## -ఆరు నెలల్లో రిజిస్ట్రేషన్ చేసి ఇస్తాను.. గట్టు శ్రీనివాస్

## -ఒక్కొక్కరిగా బయటకు వస్తున్న బాధితులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పెర్కిట్ శివారులో ని సర్వేనెంబర్ 294/1/ఆ, 294/2/ఆ, 294/3/ఆ, లలో గట్టు శ్రీనివాస్ అనే వ్యక్తి మూడు ఎకరాల 28 గుంటల స్థలంలో ఇంద్ర ప్రస్థ అనే పేరుతో వెంచర్ చేశాడు. ఆరు నెలల్లో రిజిస్ట్రేషన్ చేసి సకల సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చి 152 మంది ప్లాట్ల బాధితులను సమకూర్చుకున్నాడు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ప్లాట్ల బాధితులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వలేదని ప్లాట్ల బాధితులు ఒక్కొక్కరు బయటకొస్తున్నారు. మ్యాక నవీన్ అనే వ్యక్తి ఇంద్ర ప్రస్త వెంచర్ లో గజానికి 4500 చొప్పున 333 గజాల స్థలాన్ని 2021లో కొనుగోలు చేసి 7 లక్షల 65 వేలు చెల్లించినట్లు నవీన్ బంధువులు శుక్రవారం ఆరోపించారు. 4 సంవత్సరాలు గడుస్తున్న రిజిస్ట్రేషన్ చేయించకపోవడమే కాకుండా ఇంతవరకు ఇలాంటి సౌకర్యాలు కల్పించలేదని వాపోయాడు. రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం లేదని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఇప్పటికైనా గట్టు శ్రీనివాస్ 333 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## (టీఎస్ జేఏ) సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా...కొమ్మగాని సైదులు నియామకం



**సూర్యాపేట, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా కొమ్మ గాని సైదులు గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సైదులు గౌడ్ కు ఈ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు. అసోసియేషన్ నియమ నిబంధనలు అనుసరిస్తూ జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం సైదులు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి కి రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ జిల్లా కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, చివ్వెంల మండలం అధ్యక్షుడు చందుపట్ల శ్రీకాంత్, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు దేశ గాని వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

## హరిబాబును అభినందించిన జిల్లా కలెక్టర్



**ఆలేరు జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుకొండ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది భీమగాని హరిబాబు గౌడ్ ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా ఎన్నికైన విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం నాడు హరిబాబును ఆయన మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు....

## ఎస్సీ ఎస్టీ, ఆదివాసులు బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటా...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ





**రంగారెడ్డి జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ అభయహస్తం బడుగు బలహీన వర్గాలు ఎస్సీ,ఎస్టి, ఆదివాసులు ఎన్నికల ముందు. సీఎం రేవంత్ రెడ్డి దళితులకు గిరిజనులకు ఆర్థిక సహాయం కింద 12 లక్షలు ఇస్తానన్నారు. 18 నెలల అయిన తర్వాత కూడా ఇంతవరకు ఈ కుటుంబాన్ని కూడా అంబేద్కర్ అభయహస్తం. మాట కూడా మాట్లాడడం లేదు. అందుకని 26 జూన్ మాదిగ సంఘాల నేతలు ఎరుకల బుడుగజంగాలు ఎస్టి. అందరూ కలిసి భారీ ఎత్తున సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొనడం జరిగింది మాదిగ శక్తి ప్రధాన కార్యదర్శి. స్టేట్ దళిత మహిళా ప్రెసిడెంట్ పినపాటి రజిని మాదిగ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ వెనుకబడ్డ జాతుల వారికి ప్రతి ఒక్క కుటుంబానికి అంబేద్కర్ అభయహస్తం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొంకూరి సురేందర్, ఇటుక రాజన్న, కందం రాములన్న నరసింహ, రామచందర్ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలనుఅరికట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ ను కోరిన బిజెపి....

ఆత్మకూరు ఎం. ముద్ర..



**జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామని చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు జిల్లా అదన కలెక్టర్ భాస్కర్ రావుకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య లు మాట్లాడుతూ హైదరాబాదులోని చెరువులలో బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న ఇండ్లను తొలగించడం మనందరం చూస్తూనే ఉన్నామని చెప్పారు. ప్రభుత్వాన్నిబంధనలకు విరుద్ధంగా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నియామక పత్రం అందుకున్న లబ్ధిదారుడు చెరువులో ఇల్లు కట్టడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వెంటనే చెరువు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఇంటి నిర్మాణాన్ని ఆపాలని రిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో, ఎంపీడీవోలకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొబ్బిలి ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, నాయకులు సాయి రెడ్డి, చంద్రారెడ్డి, కొత్త భాస్కర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు మంచిగా నరేష్, బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు....

## నేడు పీజీ గెట్ పై ఫోన్ ఇన్ కార్యక్రమం

పీజీ ఉచిత విద్య అడ్మిషన్ల కొరకు ఏర్పాటు

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ%డ%పీజీ కళాశాలలో నిర్వహణ

ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ%డ%పీజీ కళాశాలలో శనివారం ఉదయం 11 గంటలకు కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ తెలంగాణ పీజీ గెట్ పీజీ ప్రవేశ పరీక్షల ఎంట్రెన్స్ పై ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. బెల్లంపల్లి పరిసర ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసుకున్న అలాగే డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పీజీలో ప్రవేశానికి నిర్వహించనున్న పీజీ గెట్ ఎంట్రెన్స్ కు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పీజీ గెట్ కు దరఖాస్తు చేసుకునే విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తగు సూచనల కోసం తమను సంప్రదించవచ్చని సూచించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎం.కామ్, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఈ నెంబర్లలో ఎం కామ్ కొరకు 9959269975, ఎంఏ ఇంగ్లీష్ కొరకు 9491560015, ఎంఏ పొలిటికల్ సైన్స్ కొరకు 7780418194 తమకు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని కళాశాల ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పేర్కొన్నారు...

## యానం ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా సుమారు 20 నిమిషాల పాటు ట్రాఫిక్ జామ్ పార్కింగ్,నోపార్కింగ్ బోర్డులు ఎక్కడ.



**యానం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** శుక్రవారం రాత్రి సుమారు 8-15 ని సమయంలో యానం ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా సుమారు 20 నిమిషాలపాటు ట్రాఫిక్ జామ్ అయ్యిందని బాటసారులు వాపోయారు. రోడ్డు ఇరువైపులా మోటారు వాహనాలు నిలిపివేయడం వల్ల మోటారు వాహనాలు ఎటూ కదలలేని స్థితిలో వాహనదారులు ఉన్నారని, ట్రాఫిక్ ను నియంత్రించవలసిన పోలీసులు లేక సుమారు 20 నిమిషముల పాటు మోటారు వాహనాల దారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఏది ఏమైనా యానాం ట్రాఫిక్ పోలీసులు యానంలో ఏరోడ్డులో అయినా మోటారు వాహనాలు పార్కు చేసేవిధంగా పార్కింగ్- నో పార్కింగ్ బోర్డులు పెడితే వాహనదారులు పార్కింగ్ లలో పెడతారని, ఆ బోర్డులు లేక వాహనదారులు ఇష్టంవచ్చిన విధంగా రోడ్లపై పార్కుచేసి వెళ్లిపోవడంవల్ల ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుందని బాటసారులు, వాహనదారులు ,ప్రయాణికులు,తెలిపారు.

## భీంగల్ మున్సిపాలిటీ పరిధిలో పనులు సమక్షించిన కమిషనర్







**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు వర్షాకాలంలో దోమల ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు మరియు బోదకాలాంటి వ్యాధులు సోకే అవకాశం ఉంది కాబట్టి వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుకోవా6లని భీంగల్ కమీషనర్ గోపు గంగాధర్ పట్టణ ప్రజలకు కోరడమైనది. అలాగే ఫ్రైడే డ్రై డే కార్యక్రమములో భాగముగా పట్టణములోని అన్ని వార్డులలో దోమల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఇంటి పరిసరాలలో నీరు నిల్వ కుండా చూడడం పనికిరాని పాత్రలు టైర్లు పగిలిపోయిన బకెట్లు తొట్లు మరియు కొబ్బరి బోండాలు ఇంటి పరిశ్రమలు లేకుండా చూడడం ఓవర్ ట్యాంకులు సంపులు డ్రమ్ములు నీటి తోటల మీద మూతలు పెట్టడం ఇంటి పై కప్పు టెర్రస్లు సన్ షెడ్ ల పైన నీరు నిల్వకుండా చూసుకోవాలని పట్టణ ప్రజలని కోరడమైనది. మరియు శానిటేషన్ సిబ్బందికి %ఋాజు% కిట్లు పంపిణి చేయడం జరిగినది. ప్రజలు ప్రత్యేకంగా మహిళలు మన ఇంట్లో వంట గది తో పాటు బయట ఆఖీలు శుభ్రంగా చేసుకోవాలని కమిషనర్ మహిళలకు సూచన ఇచ్చారు ఇంటి ముంగట చిత్త వెయ్యకుండా జాగ్రత్తలు పాటించాలని మున్సిపాలిటీ వాడకు ట్రాక్టర్ వచ్చినప్పుడు బండిలో చెత్త వెయ్యాలని ప్రజలకు కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు సహకర్ ఇన్వాలని కమిషనర్ ప్రజలకు కోరారు అదేవిధంగా భీమ్గల్ బస్సు స్టాండ్ వద్ద గుంతలు ఉన్నాయి కాబట్టి వర్షాకాలం నీళ్లు ఉండడం వలన బస్సు ప్రయాణం చేసే ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని దీనిపైన మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఫ్రైడే ఫ్రైడే సమీక్ష సమావేశం నిర్వహించిన భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** భీమ్ గల్ మండలం లోని అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు జరుపుకోవాలని గ్రామ పంచాయితీ సెక్రటరీలకు భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ ఆదేశాలు ఇవ్వబడింది ప్రతి శుక్రవారం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్ అంగన్వాడీలు వివో అధ్యక్షురాలు వివోఏ గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి ఈరోజు ఇంటింటికి తిరుగుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ ఇండ్లలో నిలువ ఉన్న నీటిని పారబోయించడం జరిగింది.. ముఖ్యంగా ఇంటి ఆవరణలో గల కుండీలు పాత టైర్లు కుండలు అదేవిధంగా కూలర్లలో నిలువ ఉన్న నీటిని ఇంటి యజమానులకు తెలిపి తొలగించడం జరిగింది కూలర్ లో నీళ్లు నిలువ ఉండడం వలన దోమలు అందులో ఉంటాయని దోమలతో మలేరియా లాంటి జరాలు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుందని చెప్పారు ప్రతి గ్రామంలో పంచాయతీ వర్కర్లతో కలిసి సెక్రెటరీ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రోడ్ వెంబడి పిచ్చి మొక్కలు తొలగిస్తూ మురికి కాలువలలో ఆంటీ లార్వాస్ప్రే బ్లీచింగ్ పౌడర్ రోడ్ల పైన బురద నీళ్లు ఆగినట్లు ఉంటే బీజింగ్ పౌడర్ వేయాలని చెప్పారు వర్షాకాలం ఉన్నది కాబట్టి మురికి కాలువల మీద దృష్టి పెట్టాలని పంచాయతీ సెక్రెటరీ లకు సూచన ఇచ్చారు ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆశ వర్కర్ అంగన్వాడీ టీచర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె విజయవంతం ద్వారా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలి







**మోత్కూర్ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం కార్మిక వర్గం పెద్ద ఎత్తున కదలి రావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ, మండల నాయకత్వంతో కలిసి పట్టణంలోని వివిధ కార్యాలయాలలో (మున్సిపల్, ఎంపీడీవో) సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలనే డిమాండ్తో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచి, కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. కార్మికులకు కనీస వేతనం మాత్రం పెంచకుండా, రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ, పేదవారిని మరిన్ని సమస్యలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. జాతీయస్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, పట్టణ నాయకులు ఎస్కే శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

## సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలి




**క్రిష్ణగిరి జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని ఎంపీడీవో మోహన్ కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ సకాలంలో అందేలా ఆయా శాఖల కు చెందిన అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. మండలంలోని తొగర్చేడు గ్రామానికి జాతీయ రహదారి నుండి 3.5 కిలోమీటర్ల బిటి రోడ్డుకు 1.20 లక్షలు, 44 జాతీయ రహదారి నుండి టి. గోకులపాడు గ్రామానికి ఆరు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు 1.50 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని త్వరలో ఈ రెండు రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని పిఆర్ఏఈ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేటికీ ఎరుకల చెరువు గ్రామ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయలేదని గ్రామ సర్పంచ్ ప్రవీణ్ వ్యవసాయ అధికారిని ప్రశ్నించారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు, నాటుసారా కేంద్రాలు విచ్చలవిడిగా ఉన్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాలకు రావడమే మానేశారని చిట్యాల గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ అన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సిఫారసు చేస్తామని ఎంపీడీవో తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ హంద్రీనీవా కాలువ లో ప్రవహించే కృష్ణా జలాలను మండలంలోని ప్రతి ఎకరాకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆల%శీ%కొండ నబి సాహెబ్ తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ఎంపిటీసీలు, సర్పంచులు ,మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ ను సన్మానించిన బ్యాంక్ సిబ్బంది



గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ సేవలు అందించడం అదృష్టం..

**శంఖవరం, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవా రంగ సంస్థలైన బ్యాంకు సేవలు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని భారతీయ స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పండు ప్రతాప్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలో గల భారతీయ స్టేట్ బ్యాంక్ లో మూడేళ్లుగా ప్రజలకు విస్తృత సేవలు అందించిన అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ బదిలీ కావడంతో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు శుక్రవారం సాయంత్రం ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా సింధు ఇండేన్ గ్యాస్ అధినేత కాపారపు రాజబాబు హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులలో సేవలందించడం అనేది కత్తి మీద సాము లాంటిదని, నిరక్షరాస్యులు అధికంగా ఉండే ప్రాంతాలకు ఉండడంతో బ్యాంకు సిబ్బంది సేవా స్ఫూర్తి అలవర్చుకుని, సహనం, ఓర్పుతో సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఇటువంటి లక్షణాలను కలిగిన వ్యక్తి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ పండు ప్రతాప్ అని, అందువల్లే ప్రతాప్ బదిలీ సిబ్బందిని, ఖాతాదారులను కలచి వేస్తుందన్నారు. సిబ్బంది వ్యవహార శైలిని బట్టే ఖాతాదారులు సంతృప్తి చెంది, బ్యాంకులు ఆర్థిక ప్రగతి సాధిస్తాయన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ మాట్లాడుతూ బ్యాంకులనేవి సేవారంగ సంస్థలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణులకు బ్యాంకు అమలు చేస్తున్న పథకాలపై అర్థమయ్యే రీతిలో వివరించడం ద్వారా ఖాతాదారునికి సేవలు అందించడం, తద్వారా బ్యాంక్ ఆర్థిక ఉన్నతకి తోడ్పాటు అందించడం ద్వారా బ్యాంకు ఉద్యోగికి, బ్యాంకుకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. శంఖవరం ఎస్ బి ఐ పరిధి గ్రామీణ నేపథ్యం కావడంతో వారి చూపే అభిమానం మరువలేనిదని ప్రతాప్ ఉద్వేగానికి గురయ్యారు. ఇక్కడి ప్రజలు తనను ఒక కుటుంబ సభ్యునిగా భావించి, అభిమానంగా పలకరిస్తూ తన విధులకు సహకరించారన్నారు. అనంతరం బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, గ్రామస్తులు ప్రతాప్ కు దుస్సాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్యాషియర్లు సుర్ల గౌతమ్, కచ్చాల కొండబాబు, అకౌంటెంట్ కుమార్, గోల్డ్ అప్రైజర్ కాశీ భాస్కరరావు, సిబ్బంది వెంకటలక్ష్మి, జిలానీ, బిసి పాయింట్లు ఇన్చార్జ్ లు తిమ్మిశెట్టి గంగాధర్, బొర్రా నాగేంద్ర, గ్రామస్తులు నాని, షేక్ నూకరాజు, పర్వత రామకృష్ణ, రేలంగి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.పోలవరం మండలం ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా సవరపు వెంకట్ నియామకం..



**ఐ. పోలవరం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షులుగా సవరపు వెంకట్ మాదిగ ను మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సవరపు వెంకట్ మాట్లాడుతూ ఐ. పోలవరం మండల ఎమ్మార్పీఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాకిచ్చిన ఈ పదవి అలంకరణ గా కాకుండా బాధ్యతగా నిర్వర్తిస్తానని సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకుల పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ జీవితాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి



- పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలును త్వరితగతిన పూర్తి చేస్తాం
- అందుకు ఎంపీ పురంధేశ్వరి పూర్తి సహకారం ఉంది
- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- పూలే అంబేద్కర్ భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తాను
- సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహనీయులు ఆయన
- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి
- గోదావరి గట్టున రూ.4.23 కోట్ల నిధులతో పూలే అంబేద్కర్ భవన నిర్మాణం



- మొదటి అంతస్తు ప్రారంభోత్సవం... ఇతర సదుపాయాలకు శంకుస్థాపన

**రాజమహేంద్రవరం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** గోదావరి గట్టున పూలే అంబేద్కర్ కమ్యూనిటీహాలుకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సహకరిస్తున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కృతజ్ఞతలు తెలిపారు. రూ.4.23 కోట్ల నిధులతో గోదావరి గట్టున నిర్మించిన పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలు మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం, ఇతర సదుపాయాలకు శంకుస్థాపన ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో ఎక్కువగా నివసించే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను గత వైసీపీ ప్రభుత్వం సచివాలయాలుగా మార్చడంతో ప్రజలు శుభకార్యాలు ఇతర ఫంక్షన్లకు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి ఇతర కల్యాణ మండపాలను బుక్ చేసుకోవలసి వచ్చేదని ఆయన అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ కమ్యూనిటీ హాళ్లు పునరుద్ధరించి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిలో భాగంగా గోదావరి గట్టున పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు నిధులు మంజూరు చేయాలని తాను కోరిన వెంటనే ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మొదటి విడత ఎంపీ నిధులను రూ. 80 లక్షలు కేటాయించడానికి అంగీకరించారని, మరిన్ని నిధులు కూడా మంజూరు చేయనున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. దీనితో పాటు ఈ భవనంలో స్కిల్ డెవలప్మెంట్, పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. బామ్ సెఫ్ నాయకుల సలహాలు సూచనలు తీసుకుని ఈ పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ సమాజంలోని కుల వివక్ష నిర్మూలనకు కృషి చేసిన పూలే అంబేద్కర్ జీవితాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వారిరువురి పేరున నిర్మించిన ఈ భవనంలో అదనపు సదుపాయాలు కల్పించేందుకు తన ఎంపీ ల్యాడ్స్ మంజూరు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ భవనం పూర్తి చేసి అన్ని సదుపాయాలు కల్పించేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనుల వల్ల గోదావరి గట్టున ఉన్న ప్రముఖుల విగ్రహాలు పూర్తిగా తొలగించకుండా వాటిని పునః ప్రతిష్ట చేస్తారని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి ప్రాజెక్టు వల్ల గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రి పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. బ్రిడ్జిలంకలో రిసార్టులు ఏర్పాటు చేయడంవల్ల పర్యాటకులు ఈ ప్రాంతంలో రెండుమూడు రోజులు ఉంటారని, దాంతో రాజమండ్రి ఆర్థికంగానూ అభివృద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. అఖంఖ గోదావరి ప్రాజెక్టు కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఎంపీ పురంధేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృషి చేస్తున్నారని, ఎంపీ పురంధేశ్వరి రూ. 80 లక్షలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి ప్రాజెక్టు తో రాజమండ్రి నగరం రూపురేఖలు మారే అవకాశం కూటమి ప్రభుత్వంలో కలిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం విస్తృత స్థాయి సమావేశాలు

రాష్ట్రంలో పార్టీ బలోపేతం అవాల్సిన అవసరం ఉందన్నారు

ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని తీసుకుంటున్నామన్నారు,

ఈ దేశ ప్రధాని రాహుల్ గాంధీ అవ్వాలని, దానికి ప్రతీ కార్యకర్త చిత్త శుద్ధితో పని చేయాలన్నారు.

బిజెపి పాలనలో దేశం వెనుక బడింది

ఏపీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిలా రెడ్డి





**రాజమహేంద్రవరం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** 11 ఏళ్లుగా బీజేపీ పాలనలో దేశం వెనకబడిందని, రాష్ట్రాన్ని బీజేపీ దారుణంగా మోసం చేసిందని ఏపీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం స్థానిక శ్రీ కృష్ణ సాయి కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న షర్మిల విలేకరుల తో మాట్లాడారు. విభజన హామీలు ఒక్కటి అమలు కాలేదని, రాష్ట్ర విభజన సమస్యలు మోడీకి పట్టడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో యోగా చేసి వెళ్ళిపోయారని, యోగా మీద ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి మీద లేదన్నారు. రాష్ట్ర అవసరాలను పట్టించుకోవడం మానేశారని, పోలవరం నిర్వీర్యం చేస్తున్న దీ, మోడీ అన్నారు. ఎత్తు తగ్గించి రాష్ట్రానికి అన్యాయం చేశారని, 41 మీటర్ల ఎత్తు అంటే అది ప్రాజెక్ట్ కానే కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆశయాలు నెరవేరవని, పోలవరం ప్రాజెక్ట్ ప్రయోజనాలు దెబ్బతీస్తుంటే ఒక్క ఎంపీ కూడా మాట్లాడటం లేదన్నారు. అన్ని పార్టీలు మోడీకి గులాం గిరి చేస్తున్నాయని, బాబు,పవన్,జగన్ ముగ్గురు మోడీకి ఊడిగం చేస్తున్నారన్నారు. 10 ఏళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, రాజధాని నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదని, విభజన హామీల్లో రాజధాని కేంద్రం నిర్మించి ఇవ్వాల్సి ఉందని, కానీ రాజధానికి నిధులు కాకుండా అప్పులు ఇస్తున్నారన్నారు. ఇంత అన్యాయం చేస్తుంటే ప్రశ్నించే వాళ్లు ఒక్కరు లేరన్నారు. ఇలాంటి సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం అవ్వాల్సి ఉందని, విభజన హామీలు కాంగ్రెస్ అధికారంలో వస్తేనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం పై దృష్టి పెట్టామని, ఈ నాలుగేళ్లు మనకు అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి కె విశ్వేశ్వర రెడ్డి, ఎ ఐ సి సి జాయింట్ సెక్రటరీ పాలక్ వర్మ, సిడబ్ల్యూ సి సభ్యులు గిడుగు రుద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం దిశగా పీఠాధిపతుల సమాలోచనలు

శ్రీరాఘవేంద్ర, శ్రీఉత్తరాధిమఠ స్వామీజీల కలయక

సుప్రీం సూచనలకు గురువుల స్పందన

భక్తులకు పండుగ వాతావరణం





**కాకినాడ జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** నవ బృందావనంలో గురువుల బృందావనాలకు పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇరువురి పీఠాధిపతులే పరిష్కార దిశగా కృషి చేయాలన్న సుప్రీంకోర్టు సూచనతో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మరియు శ్రీ ఉత్తరాది మఠం లకు చెందిన పీఠాధిపతులు పరిష్కార దిశగా సమాలోచనలు చేయడానికి ఇరువురు కలిసి ముందుకు రావడం పట్ల శిష్య బృందం తో పాటు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ రాఘవేంద్ర మఠ పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామిజీ మరియు శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ లు ఇరువురు చెన్నై మహానగరంలో ఇటీవల భేటీ అయ్యారు. శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామిజీ మాట్లాడుతూ ఇతిహాసములో సౌహార్ద్ర వాతావరణం లో పరస్పరం కలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు .సామరస్య పూర్వకంగా ఈ వివాదాన్ని పరిష్కరించుకోవడానికి తప్పక ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు. వివాదాల పరిష్కారానికి చొరవ తీసుకోవడం ద్వారా సమాజానికి ఉత్తమ సందేశాన్ని అందించిన వారవుతామని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ ఉ త్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ మాట్లాడుతూ హరి వాయు గురువుల విశేష అనుగ్రహముతో ఈ సమస్యను పరిష్కరించడానికి తప్పక కృషి చేస్తామని అన్నారు. అనేక రోజులుగా ఉన్న ఈ వివాదం త్వరలో పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు .దేవ మరియు గురువుల ఆశీస్సులతో తామిద్దరం ఈ సమస్య పరిష్కారం చేయగలమన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేస్తూ అందరూ సంతోషంగా ఉండాలన్న ప్రయత్నం చేయదలిచామని చెప్పారు. ప్రామాణికత ను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారం వైపు దిశగా తమ ప్రయత్నం ఎల్లప్పుడూ ఉంటుందని ఇందులో ఎటువంటి సందేహం అవసరం లేదన్నారు. గురువుల అర్చన విధానంపై ఏర్పడ్డ ప్రతిష్టంబన తప్పక పరిష్కారమవుతుందన్న దృఢవిశ్వాసం తమకుందని శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ప్రకటించారు. శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావన శేష వస్త్రము తో శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామిజీ ఘనంగా సత్కరించి ఆలింగనం చేసుకున్నారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర మఠపీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామిజీ నీ శ్రీ ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ విశేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాది మఠ సుధా పండితులు స్వామీజీ పూర్వాశ్రమ సోదరులు విద్యాధీశ ఆచార్ గుత్తల్, జయతీర్థ విద్యాపీఠ ప్రిన్సిపాల్ సుధాపండితులు సత్య ధ్యానాచార్ కట్టి, మఠ దివాన్ పండిత శశి ఆచార్ తో పాటు ఇరువురు మఠాలకు చెందిన పండితులు భక్తులు పాల్గొన్నారు. స్వామీజీల కలయిక అపూర్వ ఘట్టాన్ని భక్తులందరికీ తెలియపరచాలన్న ఆనందకర సందర్భాన్ని కాకినాడ సత్యదేవ మందిరవ్యవస్థాపకులు డాక్టర్ యాతగిరి పరశు రామ్ వివరించారు. నవ బృందావనం ఎంతో పవిత్రమైన క్షేత్రంగా గృహస్తులు భావిస్తారని అటువంటి ప్రాంతంలో నెలకొన్న వివాదం త్వరలో పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని పరుశురామ్ వ్యక్తం చేశారు ఇరువురు పీఠాధిపతులు ఈ విధమైన నిర్ణయానికి రావడం అదృష్టంగా ఆయన ప్రస్తావించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం మరియు శ్రీ ఉత్తరాది మఠం భక్తులకు నేడు ఆధ్యాత్మిక పండుగని ఆయన అన్నారు. తొమ్మిది మంది గురువుల బృందావనాలు ఒకే ప్రాంతంలో ఉండడం అదృష్టంగా మధ్వ గృహస్తులు భావిస్తారని త్వరలో సమస్య పరిష్కారం అవ్వాలన్న ఆకాంక్షలు వ్యక్తం చేశారు. మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ కూడా గురువులకు ప్రణామాలను అర్పిస్తూ శ్రీ ఉత్తరాది మఠాదీపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి ప్రామాణికతతో కూడిన నిర్ణయం వెలువడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశాలు



**కర్నూలు కార్పొరేషన్ జూన్ 27 (అఖండ భూమి) :** నగరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (యన్క్యాప్) పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం చేయకుండా సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన నగరంలో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. యన్క్యాప్ కార్యక్రమం ద్వారా సుంకేసుల రోడ్డు, మద్దూర్ నగర్, బి.క్యాంపు పోస్ట్ ఆఫీస్ నుండి సి.క్యాంపు టిటిడి కళ్యాణ మండపం వరకు, బి.క్యాంపు విజ్ఞాన్ మందిర్ ప్రాంతాల్లో రహదారి ఇరువైపులా ఖాళీ ప్రదేశాలపై రహదారుల నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు, కిమ్స్ ఆస్పత్రి రహదారిలో విభాగినిల్లో మొక్కలు నాటుట, సుద్దవాగు పూడికతీత పనులు పూర్తి చేయవల్సిన పనులను కమిషనర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, మనోహర్ రెడ్డి, నరేష్, బిల్డింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, ట్రైనీ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులకు మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**పుల్లలచెరువు జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం గారపెంట గూడెం గ్రామాల్లో 'దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె వెంకటేశ్వరరావు మరియు డిప్యూటీ ఎంపీడీవో వై శ్రీనివాసులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు తాసిల్దార్ కే వెంకటేశ్వరరావుమాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గిరిజనులందరికి మౌలిక సదుపాయాలైన పక్కా ఇల్లు, విద్యుత్, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు, విద్య, హాస్టల్ వసతి గృహాలు, టెలికాం సర్వీసులు, సాంకేతిక అభివృద్ధి, నైపుణ్య వికాసం మొదలగు 17 మంత్రిత్వ శాఖల సమన్వయంతో 25 రకాల కార్యాచరణలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వాటిపై చెంచు మరియు సుగాలీ, యానాది,ఎరుకల,పాముల గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం తదితర పత్రాలు లేనివారిని గుర్తించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మరలా వారం రోజుల్లో తిరిగి సమావేశం ఏర్పాటు చేసి అర్హతలను తెలియజేస్తామని వివరించారు. అలాగే మండల డిప్యూటీ ఎంపీడీవో వై శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధార్ సెంటర్స్ ఎవరికైతే ఆధార్ కార్డ్స్ లేవు ఆధార్ సెంటర్స్ ఏర్పాటు చేస్తాం అలా ఆధార్ కార్డ్ లేని వారు అతనికి వాళ్ళు బయోమెట్రిక్ పడని వారు ఉపయోగించుకోవాలని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో మండలంలో అసిస్టెంట్ ఎన్జీవో కార్యకర్తలు అందరూ మరియు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెచ్ సి స్వామిని పరామర్శించిన ప్రముఖ న్యాయవాది కప్పల సునీల్ కుమార్



**ఆలమూరు, జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** గంజాయి కేసులో ముద్దాయిలను ఛేదించేందుకు హైదరాబాద్ వెళుతుండగా మార్గం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదం విషయం విదీతమే. ఈ ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ దొంగా సుబ్రమణ్య స్వామిని మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ పరామర్శించారు. అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్వామి ఆరోగ్య పరిస్థితిని సునీల్ అడిగి తెలుసుకున్నారు. దిగులు చెందవద్దు, ఆ ధైర్య పడవద్దని తెలియజేసి మీకు అండగా మేముంటామని హామీ ఇచ్చారు.

## బీడీ స్కాలర్ షిప్ కు దరఖాస్తులు

చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్

**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** బీడీ కార్మికులకు శుభవార్త బీడీ కార్మికుల పిల్లల ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు బీడీ కార్మిక ఆసుపత్రి వైద్యుడు శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ బీడీ కార్మికుల పిల్లలకు అందించే ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రిమెట్రిక్ వారు ఆగస్ట్ 31 వరకు, పోస్ట్ మెట్రిక్ వారు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. WWW.SCHOLORSHIPS.GOV.IN వెబ్సైట్ ద్వార నమోదు చేసుకోవాలన్నారు. వివరాల కొరకు స్థానిక బీడీ కార్మిక ఆసుపత్రి లో సంప్రదించాలని కోరారు.

## ఆర్ టి ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి







**కర్నూలు వైద్యం జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆర్టిఇ 12 1సి ఆక్ట్ కింద 2025 -26 సంవత్సరానికి గాను ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా ప్రవేట్ పాఠశాలల్లో లాటరీ సిస్టం ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులను కొన్ని విద్యాసంస్థలు ప్రవేశాలను తీసుకోవడం లేదు. అందుకుగాను విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున డీఈవో ఆఫీస్ ను ముట్టడించడం జరిగింది. డీఈవో మాట్లాడుతూ. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో మీటింగ్ జరుగుతుంది కంపల్సరిగా విద్యార్థులను స్కూళ్లలో చేర్చుకోవాల్సిందిగా మీడియా ముఖంగా చెప్పడం జరిగింది... కార్యక్రమంలో చామకూరు వీరప్ప ప్రసాద్ సుధీర్.. నగేష్... కీర్తన, లక్ష్మణ్, ఖాదర్ బాషా విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు జ్ఞానేశ్వర్ గౌడ్



**వెల్దుర్తి జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు 15వ వార్డులో మినీ రింగ్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ టీడీపీ నాయకులు ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కె ఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు 5వేల లీటర్ల వాటర్ ట్యాంకును నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్ చితిలవస్థకు చేరుకొని దాదాపు మూడు సంవత్సరాలు అయినా పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపు రింగు వాటర్ ట్యాంకు దగ్గర రింగ్ వాటర్ ట్యాంకును గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని తెలిపారు. ఈ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంతో 15వ వార్డు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయకంటి గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పరిష్కార దిశగా అహర్నిశలు కృషి... మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి










**వెల్దుర్తి జూన్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మినాథ్ అహర్నిశల్ కృషి చేస్తున్నారు. తాగునీరు సమస్య ఉన్న ప్రదేశాలలో స్వయంగా పర్యవేక్షించి తక్షణ నీటి పరిష్కారం అందించడం జరిగింది. ప్రతి వార్డు వార్డు తిరిగి పంచాయతీ సిబ్బంది ద్వారా వాటర్ బాయ్స్ ను తీసుకొని వార్డులలో సమస్యలన్నీ అడిగి తెలుసుకున్నారు. పది రోజులకు ఒకసారి నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుంది. అని వాటర్ మాన్ లను అడిగి తెలుసుకున్నారు. తక్షణ నీటి సమస్య పరిష్కారం చేసేసరికి ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ ఈవో లక్ష్మీన రత్ ఉపసర్పంచ్ శ్వేత నాగేంద్ర పంచాయతీ సిబ్బంది వాటర్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామరాజ్యం తర్వాత చిరు-అనిల్ మూవీ కోసం..!



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. ఇప్పటికే షూటింగ్ చకచక జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్‌లో చిరంజీవితో పాటు నయనతార కూడా పాల్గొంటుంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అందమైన లొకేషన్స్ లో చిరంజీవి, నయనతార కాంబో సీన్స్ షూటింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరణ జరుపుతారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకుని ఒక చిన్న షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నారు. ఒక వైపు షూటింగ్ చేస్తూనే మరో వైపు ప్రమోషన్ కోసం కొన్ని షార్ట్ వీడియోలు, స్కిట్స్ వంటివి దర్శకుడు అనిల్ రావిపూడి షూట్ చేస్తూ ఉన్నాడు. వాటిని విడుదల సమయంలో వదలడం అనిల్ రావిపూడికి అలవాటు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు అలా చేయడం వల్లే మంచి రీచ్ దక్కింది. సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కంటెంట్ పరంగా, పబ్లిసిటీ పరంగా అనిల్ రావిపూడి చాలా అగ్రెసివ్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవిని ప్రమోషన్స్ కోసం ఫుల్‌గా వాడే అవకాశాలు ఉన్నాయి. అయితే నయనతార ఈ సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నయనతార తన సొంత బ్యానర్‌లో రూపొందిన తన సినిమాలకు సైతం ప్రమోషన్స్‌కి హాజరు కాదు. అప్పట్లో బాలకృష్ణ హీరోగా నటించిన శ్రీరామ రాజ్యం సినిమా ప్రమోషన్స్‌కి నయనతార హాజరు అయింది. ఆడియో విడుదల కార్యక్రమం, 50 రోజుల వేడుక తో పాటు పలు కార్యక్రమాల్లో నయనతార పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ తర్వాత ఒకటి రెండు సినిమాల ప్రమోషన్స్ లో అలా మీడియా ముందుకు వచ్చింది కానీ పూర్తి స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కాలేదు. కేవలం టాలీవుడ్ సినిమాల ప్రమోషన్స్‌కు మాత్రమే కాకుండా కోలీవుడ్ సినిమాల ప్రమోషన్స్ కి కూడా నయనతార హాజరు కావడం అరుదుగా జరుగుతుంది. ఇప్పుడు మెగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యేందుకు నయనతార ఓకే చెప్పిందట. దర్శకుడు అనిల్ రావిపూడి మొదట కథ చెప్పే సమయంలోనే మొత్తం విషయాలను క్లీయర్‌గా చెప్పాడట. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల గురించి ఆయన వివరించాడు. అందుకు తగ్గట్లుగానే పారితోషికం అధికంగా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. సాధారణ పారితోషికం కంటే ఎక్కువ ఇచ్చేందుకు మేకర్స్ ఓకే చెప్పడంతో నయనతార ప్రమోషన్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం అందుతోంది. సినిమా విడుదల సమయంలో కనీసం వారం రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి నయనతార సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. నయనతార సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయితే కచ్చితంగా మంచి ఫలితం దక్కవచ్చు.

# విశ్వంభర అక్కడ ఆగిందా?




అయితే విశ్వంభర రిలీజ్ లేటవడానికి కారణం ఏంటా అనుకుంటున్న టైమ్ లో ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో ఓ వార్త వినిపిస్తోంది. భోళా శంకర్ తర్వాత చిరంజీవి చాలా గ్యాప్ తీసుకుని యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో చేసిన సినిమా విశ్వంభర. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసుకుని చిరంజీవి తన నెక్స్ మూవీని కూడా మొదలుపెట్టాడు. కానీ ఇంకా విశ్వంభర రిలీజ్ ఎప్పుడనేది మాత్రం క్లారిటీ లేదు. దీంతో ఈ విషయంలో ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి విశ్వంభర సినిమా ఈ ఏడాది సంక్రాంతికే రావాల్సింది కానీ ఆ టైమ్ లో గేమ్ ఛేంజర్ వస్తుండటంతో చిరూ తన సినిమాను వాయిదా వేసుకున్నాడు. దానికి తోడు వీఎఫ్ఎక్స్ వర్క్స్ కూడా పెండింగ్ ఉండటంతో విశ్వంభర సినిమా పోస్ట్‌పోన్ అయింది. మొన్నామధ్య రిలీజైన విశ్వంభర టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు భారీ ట్రోలింగ్ జరగడంతో ఇప్పుడు ఆ బాధ్యతల్ని వేరే టీమ్ కు అప్పగించి చాలా జాగ్రత్తగా చేయిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే విశ్వంభర రిలీజ్ లేటవడానికి కారణం ఏంటా అనుకుంటున్న టైమ్ లో ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో ఓ వార్త వినిపిస్తోంది. విశ్వంభర సినిమా ఐటెమ్ సాంగ్ దగ్గర ఆగిపోయిందని, ఆ సాంగ్ ను ఏ హీరోయిన్ తో చేయాలా అని చిత్ర యూనిట్ సందిగ్ధంలో ఉందని సమాచారం. యంగ్ హీరోయిన్లను తీసుకుంటే లేని పోని ట్రోలింగ్ తలనొప్పి. ఇక మిగిలింది తమన్నా, పూజా హెగ్దే. తమన్నా ఇప్పటికే చాలా ఐటెం సాంగ్స్ చేసి ఉండటంతో తమన్నా అయితే రొటీన్ అయిపోతుందని పూజా హెగ్దేను తీసుకోవాలా అనే ఆలోచనలో చిత్ర యూనిట్ ఉందట. మొత్తానికి ఐటెం సాంగ్ విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేక విశ్వంభర టీమ్ గత కొన్నాళ్లుగా డిస్కషన్స్ చేస్తుందట. అయితే సీజీ వర్క్స్ అన్నీ పూర్తయ్యి, చేతికి వస్తే కానీ విశ్వంభర రిలీజ్ డేట్ గురించి ఓ క్లారిటీ రాలేదు. జూన్ ఫస్ట్ వీక్ లోనే సీజీ వర్క్ పూర్తి అవాల్సింది కానీ ఇంకా అది పూర్తవలేదు. సీజీ పూర్తైపోయి కాపీ వస్తే ఆగస్ట్ నెలాఖరులో లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. ఇక సినిమా హక్కుల విషయానికొస్తే ఆల్రెడీ విశ్వంభర డిజిటల్ రైట్స్ ను అమెజాన్‌కు, శాటిలైట్ రైట్స్ ను జీకి అమ్మేసినట్టు తెలుస్తోంది. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## సోదరి మన్నారాకు కష్టం..ఓదార్చిన ప్రియాంక చోప్రా




ప్రియాంక చోప్రా - మన్నారా చోప్రా వరుసకు కజిన్స్ అనే విషయం తెలిసిందే. మన్నారా టాలీవుడ్ లో కథానాయికగా కొనసాగుతోంది. అయితే తన ఎదుగుదలకు ప్రియాంక చోప్రా నుంచి సహకారాన్ని మన్నారా ఆశించదు. ఇక మన్నారా తన సోదరితో సత్సంబంధాలను కలిగి ఉంది. ఇటీవలే మన్నారా తన తండ్రి, ప్రముఖ లాయర్ రామన్ రాయ్ ని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈరోజు ప్రియాంక చోప్రా, ఆమె సోదరుడు సిద్ధార్థ్ చోప్రా తమ పిన తండ్రి అయిన రామన్ రాయ్ హండా మృతికి సంతాపం తెలిపారు. తమ ఇన్‌స్టాలో సందేశాన్ని షేర్ చేసారు. ఫుఫాజీ (మామ)కి నివాళులు అర్పించారు. మీరు ఎప్పటికీ మా హృదయాల్లో ఉంటారని ప్రియాంక చోప్రా వ్యాఖ్యానించారు. ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోండి, రామన్ అంకుల్ (ఫుఫాజీ).. ఓం శాంతి అని రాసారు. మన్నారా తండ్రి, న్యాయవాది రామన్ రాయ్ హండా(71) సోమవారం ముంబైలో మరణించారు. తన తండ్రి మరణం గురించి మన్నారా సోషల్ మీడియాల ద్వారా తెలియజేసింది. జూన్ 18న మధ్యాహ్నం 1 గంటలకు ముంబైలోని అంధేరీ వెస్ట్‌లోని అంబోలిలోని శ్మశానవాటిక మైదానంలో అంత్యక్రియలు జరగనున్నాయి. రామన్ రాయ్ హండా ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. ఆయనకు భార్య కామిని, కుమార్తెలు మన్నారా, మితాలి ఉన్నారు. రామన్ కొన్ని రోజులుగా అనారోగ్యానికి చికిత్స పొందుతున్నారు. జిడ్ సినిమాతో మన్నారా బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. అటుపై దక్షిణ భారత చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. తెలుగులో పలు చిత్రాల్లో నటించింది. సల్మాన్ ఖాన్ రియాలిటీ షో %-%బిగ్ బాస్ 17%-%, లాఫ్టర్ చెఫ్స్ - అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్ సీజన్ 2 లలో కూడా కనిపించింది.

## మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిన భీమ్స్



భోళా శంకర్ నిరాశపరచడంతో ఆలోచనలో పడిన మెగాస్టార్ ఇకపై యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్లతో వర్క్ చేయాలని డిసైడ్ కావడం తెలిసిందే. ఇందులో భాగంగానే యంగ్ డైరెక్టర్ మల్లిడి వశిష్టతో భారీ సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. షూటింగ్ ఆల్ మోస్ట్ కంప్లీట్ అయింది. కానీ ఒక్క పాట మాత్రం బ్యాలెన్స్‌గా ఉంది.

అదే స్పెషల్ నంబర్. ఈ స్పెషల్ సాంగ్‌లో చిరుతో పోటా పోటీగా డ్యాన్స్ చేసి గ్లామర్ మెరుపులు మెరిపించే హీరోయిన్ కోసం దర్శకుడు ఇప్పుడు అన్వేషణలో పడ్డాడు. వీఎఫ్ ఎక్స్ వర్క్ కారణంగా రిలీజ్ డేట్ వాయిదాపడుతూ వస్తోంది. అంతే కాకుండా చిరుపై చేయాలనుకున్న స్పెషల్ సాంగ్ కూడా పూర్తి కాలేదు. దీంతో దర్శకుడు వశిష్టతో పాటు డైరెక్షన్ టీమ్, మేకర్స్ కంగారు పడుతున్నారట. ఈ పరిస్థితి ఇలా ఉంటే ఈ సినిమా కోసం చిరుపై చేయాలనుకున్న స్పెషల్ నంబర్‌కు సంబంధించిన ట్యూన్స్ ఇంత వరకు ఫైనల్ కాలేదని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీకి ఆస్కార్ అవార్డ్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సాంగ్ కోసం ఇప్పటికే కీరవాణి కొన్ని స్పెషల్ ట్యూన్స్ రెడీ చేసి వినిపించారట కానీ అవేవీ అంతగా నచ్చలేదని, మరింత కొత్తగా, యూత్‌లో జోష్‌ని నింపే విధంగా ఉండాలని టీమ్ భావించి ఆ బాధ్యతల్ని యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్‌కు అందించినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. 'బలగం' నుంచి భీమ్స్ పేరు ఇండస్ట్రీలో రీసౌండ్ ఇస్తోంది. అంతే కాకుండా ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం'తో మరో బ్లాక్ బస్టర్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. అంతే కాకుండా దీని తరువాత మెగాస్టార్‌తో అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ డ్రామాకు కూడా భీమ్స్ మ్యూజిక్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌తో చిరుకు మ్యూజిక్ చేసే బంపర్ ఆఫర్‌ని సొంతం చేసుకున్న భీమ్స్ తాజాగా మరో సారి 'విశ్వంభర'లోని స్పెషల్ సాంగ్‌కు సంగీతం అందించే ఛాన్స్‌ని కొట్టేశాడని తెలుస్తోంది. కీరవాణి ప్రస్తుతం 'హరి హర వీరమల్లు' రీరికార్డింగ్‌లో బిజీగా ఉండటం వల్ల 'విశ్వంభర' స్పెషల్ సాంగ్ బాధ్యతల్ని టీమ్ భీమ్స్‌కు అప్పగించిందట. అంతే కాకుండా చిరు, అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌కు భీమ్స్ అందించిన పాటలు నచ్చి అవకాశం ఇచ్చారని మరో వాదన వినిపిస్తోంది. ఇది ఎంత వరకు నిజమన్నది తెలియాలంటే టీమ్ స్వయంగా ప్రకటించే వరకు వేచి చూడాల్సిందే.

# సంయుక్త ప్లానింగ్ మామూలుగా లేదుగా



సంయుక్తమీనన్..కేరళ పాలక్కాడ్‌కు చెందిన ఈ మలయాళీ సోయగం గత కొంత కాలంగా తెలుగులో వరుస క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తూ గోల్డెన్ లెగ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న హీరోలకు హిట్‌లని అందిస్తూ ఇండస్ట్రీలో లక్కీ హీరోయిన్‌గా మారిన సంయుక్త మీనన్ ఇప్పుడు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ అని తేడా లేకుండా అన్నీ భాషల్లీ చుట్టేస్తూ క్రేజీ ప్రాజెక్టులని సొంతం చేసుకుంటోంది. పవన్, రానాల సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి సంయుక్త అదే ఊపులో క్రేజీ స్టార్లతో కలిసి నటిస్తూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటూ ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం తెలుగులో నిఖిల్ హీరోగా రామ్ చరణ్ తన స్నేహితుడితో కలిసి నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ ,స్వయంభు,తో పాటు నందమూరి నటసింహం బాలకృష్ణ నటిస్తున్న భారీ ఎమోషనల్ యాక్షన్ డ్రామా ,అఖండ2,లోనూ నటిస్తోంది. బోయపాటి శ్రీను డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇదిలా ఉంటే తాజాగా మరో పాన్ ఇండియా మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అదే పూరి జగన్నాథ్ ఫిల్మ్. ఈ ప్రాజెక్ట్‌తో సంయుక్త ఖాతాలో మొత్తం ఏడు సినిమాలు వచ్చి చేరాయి. ప్రస్తుతం తను బ్యాక్ టు బ్యాక్ 7 క్రేజీ ప్రాజెక్ట్స్‌లలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదే ఏడాది కాజోల్‌తో నటిస్తున్న ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ,మహారాగ్ని:క్వీన్ ఆఫ్ క్వీన్స్,తో బాలీవుడ్ బాటపడుతోంది. ఇక తెలుగులో శర్వానంద్ హీరోగా రూపొందుతున్న ,నారీ నారీ నడుమ మురారీ,లోనూ నటిస్తోంది. సంయుక్త నటిస్తున్న మరో తెలుగు సినిమా ,హైందవ,.బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. మలయాళంలో మోహన్‌లాల్‌తో ,రామ్,లోనూ నటిస్తోంది సంయుక్త. దీని షూటింగ్ ఆగిపోయింది. తిరిగి త్వరలో ప్రారంభం కానుంది. ఇక వీటితో పాటు ఇదే ఏడాది లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లోకి అడుగుపెడుతోంది. రాఘవలారెన్స్ హీరోగా భాగ్యరాజ్ కన్నన్‌తో లోకేష్ కనగరాజ్ ,బెంజ్, మూవీని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో లారెన్స్‌కు జోడీగా సంయుక్త నటిస్తోంది. ఇలా వరుసగా 7 క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఈ ఏడాది సంయుక్త డైరీ ఫుల్ కావడంతో ఆమె ప్లానింగ్ మామూలుగా లేదుగా అని ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు.

## జంగిల్‌లో చిక్కుకున్న 20 మంది స్టార్లు!



బాలీవుడ్ లో హౌస్ ఫుల్ 5 తరవాత మరో భారీ ఫ్రాంఛైజీ చిత్రం వెల్ కం టు ది జంగిల్ (వెల్ కమ్ 3) గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో అక్షయ్ కుమార్, పరేష్ రావల్, సునీల్ శెట్టి, దిశా పటాని, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, రవీనా టాండన్, లారా దత్తా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ఫిరోజ్ నదియాద్‌వాలా సమర్పకుడు. అయితే ఈ సినిమా చిత్రీకరణ నత్తనడకన సాగడంతో అభిమానులు చాలా కాలంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల రెండు మూడు షెడ్యూళ్లను రద్దు చేయడంతో అసలు ఈ సినిమా పూర్తవుతుందా లేదా? అనే సందిగ్ధత నెలకొంది. బాలీవుడ్ మీడియా కథనం ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ ఊహించని విధంగా ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని తెలుస్తోంది. పెద్ద స్టార్ల కాల్షీట్ల సర్దుబాటు కష్టంగా మారింది. చెల్లింపులు సరిగా లేవు. ఫలితంగా షూటింగ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఇప్పటివరకు మూడు షెడ్యూల్‌లు రద్దు చేసారని, దీనితో నటీనటులు ప్రాజెక్ట్ విషయంలో ఏం జరుగుతోందో అర్థం కాని గందరగోళం ఉన్నారని చెబుతున్నారు. 60 శాతం షూటింగ్ పూర్తయిందని, ఇంకా 40 శాతం పూర్తి చేయాల్సి ఉందని సమాచారం. పెండింగ్‌లో ఉన్న షూటింగ్ గురించి స్పష్టత లేదని కథనాలొస్తున్నాయి. మరింత లోతుగా వివరాల్లోకి వెళితే, నటీనటులు, టెక్నీషియన్లకు బకాయిలు చెల్లించకపోవడంతో ఇది మధ్యలో ఆగిపోయింది. 15 మందికి పైగా అగ్ర తారలు ఇందులో నటిస్తున్నారు. కాంబినేషన్ డేట్లను పొందడం చాలా పెద్ద శ్రమతో కూడుకున్నది. ప్రారంభంలో ప్రతి నటుడు ఉత్సాహంగా ఉన్నారు. కానీ షూట్ రద్దు చేయడం కారణంగా ఇతర షెడ్యూళ్లను మ్యానేజ్ చేయడం సమస్యగా మారింది. నటీనటుల తేదీలను వేరొక సినిమాకి ఇచ్చి ఉంటే వాటిని సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అక్షయ్ కుమార్ సహా ఇతర స్టార్ల డేట్లను సర్దుబాటు చేయాల్సి ఉంటుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అహ్మద్ ఖాన్-నదియాద్ వాలా ద్వయం దీనికి పరిష్కారం కనుగొని, ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడి సవ్యంగా పూర్తి చేయాల్సి ఉంటుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559